Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్ అందించడమే మీ పని..
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 172 | హైదరాబాద్ | శనివారం 16 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# పెట్రో మంట

## పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు .. లీటర్‌పై రూ.3 పెంచిన కంపెనీలు

### సీఎన్‌జీ వాహనదారులకూ షాకే.. కిలో సీఎన్‌జీపై రూ.2 బాదుడు

### హైదరాబాద్‌లో పెట్రోల్ 110.89, డీజిల్ రూ.98.96

న్యూఢిల్లీ, మే 15: పశ్చిమాసియాలో సంక్షోభం నేపథ్యంలో దేశవ్యాప్తంగా పెట్రో ల్, డీజిల్ ధరలు శుక్రవారం భగ్గుమన్నాయి. లీటర్ పెట్రోల్‌పై రూ.3, లీటర్ డీజిల్‌పై రూ.3 పెరిగాయి. పెట్రోల్, డీజిల్ వాహనదారులకే కాదు.. సీఎన్‌జీ వాహనదారు లకూ ఆయిల్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీపై రూ.2 చొప్పున పెంచాయి. పెరిగి న ధరలు శుక్రవారం ఉదయం నుంచే అమల్లోకి వచ్చాయని ఆయిల్ కంపెనీలు వెల్లడిం చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, హోర్ముజ్ జలసంధిలోని తీవ్ర ఆంక్షల నేపథ్యంలో ప్రపంచవాప్తంగా ము డిచమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ ప్రభుత్వరంగ చమురు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను పెంచకుండా స్థిరంగా ఉంచాయి. దీంతో అవి తీవ్ర ఆర్థిక ఒత్తిళ్లు ఎదురవడంతో లీటర్‌కు రూ.3 పెంచి వాహనదారులపై భారా న్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రో ల్, డీజిల్ ధరలు దాదాపు స్థిరంగా ఉన్నాయి. అయితే లోక్‌సభ ఎన్నికల ముందు 2024 మార్చిలో లీటర్‌కు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల భారీస్థాయిలో ప్రచారం జరిగింది. అయితే సరిపడా నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడూ పేర్కొం టూ, వచ్చిన ఆరోపణలను కొట్టిపారేసింది. ఈ క్రమంలో ధరలు పెరగడం గమనార్హం. అయితే ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగొచ్చనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు

- మిగతా 2వ పేజీలో




**పెట్రోల్ ధరలు**

| నగరం పేరు | లీటర్ ధర |
|---|---|
| తెలంగాణ | 110.89 |
| ఆంధ్రప్రదేశ్ | 111.27 |
| చెన్నై | 103.67 |
| కోల్‌కతా | 108.70 |
| ముంబై | 106.68 |
| ఢిల్లీ | 97.77 |

**డీజిల్ ధరలు**

| నగరం పేరు | లీటర్ ధర |
|---|---|
| తెలంగాణ | 98.96 |
| ఆంధ్రప్రదేశ్ | 98.78 |
| ఢిల్లీ | 93.67 |
| కోల్‌కతా | 98.24 |
| ముంబై | 96.25 |
| చెన్నై | 98.11 |



## భారత్‌కు ఇంధన భద్రత

భారత్, యూఏఈ మధ్య 7 ఒప్పందాలు

పెట్రోలియం, ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ నిల్వల పెంపునకు యూఏఈ సహకారం

భారత్‌కు ఎల్పీజీ దీర్ఘకాలిక సరఫరాకు ముందుకొచ్చిన అరబ్ ఎమిరేట్స్

యూఏఈ అధ్యక్షుడు నహ్యాన్‌తో మోదీ భేటీ

వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయం

పశ్చిమాసియాలో శాంతి సాధనకు సహకరిస్తామన్న ప్రధానమంత్రి

2లో



## నీటి వృథాను అరికట్టాలి

### భూగర్భజలాల సంరక్షణకు చర్యలు

### తాగునీటి భద్రతపై ప్రత్యేక దృష్టి

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్, మే 15 (ప్రజాతీర్పు) : భూగర్భ జలాల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫ్లోరైడ్, నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో శుక్రవారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, డిప్యూటీ డైరెక్టర్ పీ జ్యోతికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూగర్భ జలాల సంరక్షణ అన్నది అత్యంత ప్రాధాన్యతాంశమని, ఈ విషయంలో రైతులకు ప్రత్యేక అవగాహన కలిగించెం దుకు అధికారులు చొరవ చూపాలని సూచించారు. అదే సమయంలో నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడడంతో పాటు వృథాగా పోయే నీటిని నియంత్రించేందుకు

- మిగతా 2వ పేజీలో



## జూన్ 21న మళ్లీ నీట్

పరీక్షా సమయం 15ని.. పొడిగింపు

14 నాటికి అడ్మిట్ కార్డులు

పరీక్షా కేంద్రాల ఎంపికకు వారం గడువు

మళ్లీ ఫీజు కట్టవద్దు .. వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్ష

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

నీట్ పేపర్ లీక్‌లో కీలక సూత్రధారి అరెస్ట్

పుణెలో కెమిస్ట్రీ లెక్చరర్ పీవీ కులకర్ణిని అదుపులోకి తీసుకున్న సీబీఐ

2లో



## 2034 వరకు నేనే సీఎం

### ఆ తర్వాతే జాతీయ రాజకీయాల్లోకి..

పార్టీ చెప్పిన వారికి రాష్ట్రాన్ని అప్పగించి వెళ్తా

వే2న్యూస్ కాంక్లేవ్‌లో సీఎం రేవంత్.. నా అనుభవాన్ని దేశం కోసం ఉపయోగిస్తా..

ప్రధాని పదవి కోసం రాహుల్‌ను ఒప్పించా..2029లో రాహుల్ ప్రధాని అభ్యర్థి

నా ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తారు.. బాలిక విషయంలో ఎలా అంటే అలా వెళ్లలేం

బండి సంజయ్ తన కొడుకును తెచ్చి పోలీసులకు అప్పగించాలి

హైదరాబాద్, మే 15 (ప్రజాతీర్పు): '2034 వరకు నేనే ముఖ్యమంత్రిని. ఆ తర్వాత ఉండను. తర్వాతి తరానికి అవకాశం ఇస్తా. పార్టీ చెప్పిన వారికి రాష్ట్రాన్ని అప్పగించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తా. నా అనుభవాన్ని దేశం కోసం ఉపయోగిస్తా..' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. 2034 వరకు కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు అధికారం ఇస్తారని ఆయన మరోమారు

- మిగతా 2వ పేజీలో




## భేషజాలకు పోవద్దు

టిమ్స్ ఆస్పత్రులను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి

కేసీఆర్ ప్రభుత్వం కొనసాగితే రెండేళ్ల క్రితమే పూర్తయ్యేది

సనత్‌నగర్ టిమ్స్‌ను సందర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో



## మా చర్చలు చరిత్రాత్మకం

### డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్ స్పష్టీకరణ

### చైనాలో ముగిసిన అమెరికా అధ్యక్షుడి పర్యటన

బీజింగ్: చైనాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మూడు రోజుల పర్యటన శుక్రవారం ముగిసింది. స్వదేశానికి పయనమయ్యారు. ఆయన గురువారం, శుక్రవారం చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించుకున్నారు. తమ చర్చలను చరిత్రాత్మకమైనవి, మైలురాయిగా ఇద్దరు నేతలు అభివర్ణించారు. ఇరాన్ యుద్ధం, ద్వైపాక్షిక వాణిజ్య ఘర్షణలతో సహా పలు అంతర్జాతీయ సమస్యలపై వారు అభిప్రాయాలు పంచుకున్నారు. రాజధాని బీజింగ్‌లో చైనా అధినేతలు నివసించే, అత్యంత పటిష్టమైన భద్రత కలిగిన జోంగ్నాన్‌హయ్‌లో చివరిరోజు ట్రంప్, జిన్‌పింగ్ సమావేశమయ్యారు. తమ చర్చలను ముగించారు. వారిద్దరూ ఆ ప్రాంగణంలో నడుస్తూ,

- మిగతా 2వ పేజీలో



## 26లోపు వీడియో క్లిప్పింగ్స్ తొలగించాలి

### హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఆదేశం

### బండి భగీరథ్ కేసులో నా పేరును ఎక్కడా వాడొద్దని కేంద్రమంత్రి సంజయ్ పిటిషన్

హైదరాబాద్, మే 15: తన కుమారుడిపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి తన పేరు తో ప్రసారం అయిన వీడియోలను, ప్రచురించిన పత్రికా కథనాలను తొలగించాలని, భవిష్యత్తులో తన పేరును

- మిగతా 2వ పేజీలో

## కాంగ్రెస్‌లో ఎదురు చూపులేనా?




### మంత్రివర్గ విస్తరణపై నేతల ఆశలు

భర్తీకాని 2 పదవులు.. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎవరో?

ఈసారి నలుగురికే అవకాశం.. నేతల్లో ఉత్కంఠ.. అధిష్ఠానంపై ఆశలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు తీసుకుని సంవత్సరంన్నర అవుతుంది. కానీ నేటికీ ఫుల్ టీమ్ రిక్రూట్మెంట్ జరగలేదు. ఇప్పటి వరకు సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, ఇటీవల డీసీసీ అధ్యక్షుల నియామకం మాత్రమే జరిగింది. పార్టీ కమిటీలో పీసీసీ సెక్రటరి, అధికార ప్రతినిధి పోస్టులు నింపాల్సి ఉంది. రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నపుడు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మహేష్ కుమార్ గౌడ్, జగ్గా రెడ్డి, గీతా రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, అజారుద్దీన్‌లు

- మిగతా 2వ పేజీలో

కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలతో సతమతమవుతోంది. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు అవుతున్నా ఇంకా పూర్తిస్థాయిలో మంత్రివర్గం ఏర్పాటు కాలేదు. ఇంకా 2 స్థానాలు భర్తీ చేసుకునే అవకాశం ఉన్నా.. పార్టీ అధిష్ఠానం మీనమేషాలు లెక్కిస్తోంది. అలాగే, టీపీసీసీకి పూర్తి కార్యవర్గ విషయం కూడా అదే విధంగా ఉంది. దీంతో ఆశావహులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు.

## 26లోపు వీడియో క్లిప్పింగ్స్ తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

వాడకుండా నిలువరించాలని కోరుతూ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో శుక్రవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ పిటిషన్ దాఖలు చేశారు. దానిపై.. ఈనెల 26లోపు వీడియో క్లిప్పింగులను, పత్రికా కథనాలను, పోస్టర్లను తొలగించా లని కోర్టు తీర్పు ఇచ్చింది. తన కుమారుడిపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి భవిష్యత్తులో మీడియా, సోషల్ మీడియాలో తన పేరు వాడకుండా నిలువరించాలని బండి సంజయ్ హైదరా బాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. ఇప్పటివరకు తన పేరుతో ప్రసారం అయిన వీడియోలను కూడా తక్షణమే తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. తన కుమారుడిపై నమోదైన కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, ఈ వివాదంలో తన పేరును ఎక్కడా ఉపయోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై స్పందించిన కోర్టు.. బండి భగీరథ్ కేసులో బండి సంజయ్‌ను లక్ష్యంగా ప్రసారం చేసిన వీడియో క్లిప్పింగులను, పత్రికా క్లిప్పింగులను, డిజిటల్ కంటెంట్, వాల్ పోస్టర్లను తొలగించాలని ఉత్తర్వులు జారీచేసింది. ఈనెల 26లోపు తొలగించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించింది.

**బాలిక వివరాలు వెల్లడించిన వారిపై కేసులు..**

బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో బాలిక వివరాలు సోషల్ మీడియాలో ప్రసారం చేసిన వారిపై పేట్ బషీరాబాద్ పోలీసులు శుక్రవారం కేసులు నమోదు చేశారు. సోషల్ మీడియాలో బాలిక ఫొటోలు, వీడియోలు, ఆమె తల్లిదండ్రుల వివరాలు వెల్లడించిన నిర్వాహకులపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసులు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ ఫిర్యాదు మేరకు మైనర్ల గుర్తింపును బహిర్గతం చేసినందుకు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే బాలిక, ఆమె కుటుంబ వివరాలు బహిర్గతం చేసిన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ఖాతాల ఐడీలు, సం బంధిత యూఆర్‌ఎల్‌ల ద్వారా ఖాతాలను నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకున్నట్టు పోలీసు అధికారులు తెలిపారు. కాగా పోక్సో కేసుల్లో బాధితులుగా ఉన్న మైనర్‌లు, వారి కుటుంబ సభ్యు ల వివరాలను, ఫొటోలను బయటకు వెల్లడించకూడదని, అలా చేస్తే నేరమని పోలీసులు హెచ్చరి స్తున్నారు.

## మా చర్చలు చరిత్రాత్మకం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుకుంటూ, మధ్యమధ్యలో ఆగి తోటలోని చెట్లను, పువ్వులను చూస్తూ ముందుకు కదిలారు. చైనా పర్యటన విజయవంతమైందని ట్రంప్ ఉద్ఘాటించారు. ఇది మరపురాని పర్యటన అని అభివరి?ంచారు. అనేక విషయాలపై చైనాతో అంగీకారానికి వచ్చామని తెలిపారు. ఇరుదేశాలు అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయని, అనేక సమస్యలను పరిష్కరించుకున్నాయని వెల్లడించారు. ఇది రెండు దేశాలకు, ప్రపంచానికి మేలు చేస్తుందన్నారు. అయితే, ఆ ఒప్పందాలు ఏమిటన్నది బయటపెట్టలేదు. జిన్‌పింగ్ తన పాత స్నేహితుడేనని, ఆయన పట్ల తనకు చాలా గౌరవం ఉందని, తమ మధ్య ఒక మంచి సంబంధాలున్నాయని ట్రంప్ స్పష్టంచేశారు. అమెరికా--చైనా సంబంధం చాలా ముఖ్యమైందని, అది మరింత మెరుగుపడుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

**ఉమ్మడి అవగాహనకు వచ్చాం**

ట్రంప్ పర్యటన చరిత్రాత్మకమని జిన్‌పింగ్ ఉద్ఘాటించారు. వ్యూహాత్మక స్థిరత్వంతో కూడిన నిర్మాణాత్మక చైనా--అమెరికా సంబంధాన్ని నిర్మించుకోవడానికి ఇరుపక్షాలు ఒక నూతన దృక్పథాన్ని ఏర్పరచుకున్నాయని వెల్లడించారు. ఆర్థిక, వాణిజ్య సంబంధాలను స్థిరంగా ఉంచడం, వివిధ రంగాల్లో ఆచరణాత్మక సహకారాన్ని విస్తరించడం, వివాదాలను సముచిత రీతిలో పరిష్కరించుకోవడం, అంతర్జాతీయ, ప్రాంతీయ సమస్యలపై సంప్రదింపులు, సమన్వయాన్ని పెంపొందించుకోవడం వంటి అంశాలపై ఉమ్మడి అవగాహనకు చేరుకున్నామని స్పష్టంచేశారు.

**బోయింగ్ నుంచి చైనాకు 200 విమానాలు!**

అమెరికాకు చెందిన విమానాల తయారీ సంస్థ బోయింగ్ నుంచి చైనా రాబోయే పదేళ్లలో 200 విమానాలు కొనుగోలు చేయనుందని డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఆయన స్వదేశానికి తిరిగివెళ్తూ ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో మీడియాతో మాట్లాడారు. బోయింగ్ నుంచి విమానాల కొనుగోలుకు చైనా అంగీకరించిందని, జిన్‌పింగ్‌తో జరిగిన భేటీలో ఈ మేరకు ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో 750 విమానాలను చైనా కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. ఇరాన్ నుంచి చమురు కొనుగోలు చేసే చైనా కంపెనీలపై విధించిన ఆంక్షలను ఎత్తివేయడంపై త్వరలో నిర్ణయం తీసుకుంటానని ట్రంప్ తెలిపారు. తైవాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించే ఒప్పందం ముందుకు సాగుతుందా లేదా అనే దానిపై తాను ఇంకా నిర్ణయం తీసుకోలేదని వివరణ ఇచ్చారు.

**పాకిస్తాన్‌కు మేలు చేయడానికే..**

పాకిస్తాన్‌కు మేలు చేసే ఉద్దేశంతో ఇరాన్‌తో కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ట్రంప్ తెలిపారు. ఇరాన్‌పై ఇక ఎలాంటి బాంబు దాడులు జరగవని స్పష్టం చేశారు. మరో దేశం(పాక్) చేసిన అభ్యర్థన మేరకు ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చామని చెప్పారు. పాకిస్తాన్‌కు సహాయం చేయాలనే ఉద్దేశంతో అలా చేశామని అన్నారు. షీ జిన్‌పింగ్ మరో ఐదారు నెలల్లో అమెరికాలో పర్యటించనున్నారని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ చెప్పారు. సమావేశాలు, ఫోన్‌కాల్స్, లేఖల ద్వారా సన్నిహిత సంబంధాలు కొనసాగించడానికి వారిద్దరూ అంగీకరించారని తెలిపారు.

## కాంగ్రెస్‌లో ఎదురు చూపులేనా?

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. రాష్ట్రంలో హస్తం సర్కార్ ఏర్పాటుతో రేవంత్ సీఎంగా పగ్గాలు చేపట్టగా.. మహేష్ కుమార్ గౌడ్ పార్టీ ప్రెసిడెంట్‌గా ఎంపికయ్యారు. అదే టీమ్‌లోని మరో వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజారుద్దీన్ ప్రస్తుతం మంత్రిగా రేవంత్ కేబినెట్‌లో ఉన్నారు. ఇక గీతారెడ్డి ఆరోగ్య పరిస్థితి రిత్యా యాక్టీవ్‌గా లేరు. అంజన్ కుమార్ యాదవ్ సైతం పార్టీపై కొంత నిరాశతో ఉన్నారు. తూర్పు జగ్గారెడ్డి మాత్రం పొలిటికల్‌గా చాలా యాక్టివ్ రోల్ పోషిస్తున్నారు. గత పీసీసీ కార్యవర్గంలో అయిదుగురు వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఉంటే.. ఈ సారి నూతన కార్యవర్గంలో నలుగురు సభ్యులకు అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. అయితే కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ల కోసం పోటీ పడుతున్న వారిలో రెడ్డి సామజిక వర్గం నుంచి రోహిన్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రయత్నం చేస్తుంటే.. ఎస్సీ సామజిక వర్గానికి చెందిన ఏఐసిసి సెక్రటరీ సంపత్ కుమార్, ఎస్టీ సామజికవర్గం నుండి మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, మైనారిటీ కోటా నుండి నాంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కాండిడేట్ ఫిరోజ్ ఖాన్, ఫయిమ్ ఖురేషి, మహిళల నుండి సునీత ముదిరాజ్ ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న తూర్పు జగ్గారెడ్డికి పార్టీ ప్రచార కమిటి చైర్మన్‌గా బాధ్యతలు అప్పగిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి.

**మంత్రివర్గంపై జోరుగా చర్చ**

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా జోరుగా చర్చ నడుస్తోంది. రేవంత్ టీమ్‌లో ఇంకా రెండు కేబినెట్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. వాటి భర్తీకి ఎప్పటి నుంచో తర్జన భర్జన జరుగుతున్నా..ఆశావహుల నుంచి తీవ్ర పోటీ ఉండటంతో అధిష్టానం కాస్త వేచి చూసే ధోరణిని అవలంభిస్తోంది. అందరిని మెప్పించి.. సయోధ్యతో ముందుకు వెళ్లాలని చూస్తోంది. ఐతే రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తి కావడంతో పూర్తిస్థాయి మంత్రివర్గ విస్తరణకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. అందుకోసం త్వరలోనే సీఎం రేవంత్ హస్తిన పర్యటనకు వెళ్లనున్నట్టు.. ఆ టూర్‌తో మంత్రివర్గ విస్తరణపై క్లారిటీ రానుందనే వార్తలు వినిపిస్తున్నాయి. సామాజిక సమీకరణాల ఆధారంగా మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం ప్లాన్ చేస్తోంది. ఆ సామాజిక వర్గానికి ప్రాతినిథ్యం లేకపోవడంతో.. ఆయా లీడర్లలో ఒకరికి చోటు దక్కే ఛాన్స్ ఉంది. కేబినెట్‌లోకి కొత్తగా ఇద్దరికి చోటుతో పాటు.. ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖలనూ మార్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఐతే ఒక బీసీ మంత్రికి ఉద్వాసన పలికి.. ఆ స్థానంలో ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు అవకాశం కల్పిస్తారని గతంలో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ అలాందేమీ లేదని, పీసీసీ చీఫ్ పోస్టుతో తాను సంతృప్తిగానే ఉన్నట్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు స్పష్టం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధిష్టానం ముందు రెండు టాస్కులు ఉన్నాయి.

## భారత్‌కు ఇంధన భద్రత

అబూదాబీ: పశ్చిమాసియాలో శాంతి సాధనకు సహకరించడానికి భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆయన శుక్రవారం అబూదాబీలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్--నహ్యాన్‌తో సమావేశమయ్యారు. భారత్--యూఏఈ ద్వైపాక్షిక సంబంధాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. భారత్‌కు ఇంధన భద్రత కల్పించడంతోపాటు రక్షణ, సాంకేతిక రంగాల్లో వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా కీలక ఒప్పందాలపై ఇరుపక్షాలు సంతకాలు చేశాయి. భారత్‌లో 5 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ ముందుకొచ్చిందని మోదీ వెల్లడించారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి మొదట యూఏఈలో పర్యటించారు. దాదాపు రెండున్నర గంటలపాటు అబూదాబీలో ఉన్నారు. యూఏఈ అధ్యక్షుడితో జరిగిన భేటీలో మాట్లాడుతూ.. యూఏఈపై ఇరాన్ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అరబ్ ఎమిరేట్స్‌ను లక్ష్యంగా చేసుకోవడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టంచేశారు. పరిస్థితిని యూఏఈ సంయమనంతో ఎదుర్కొన్న తీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు.

**సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త ఊపు**

పశ్చిమాసియా సంక్షోభం వల్ల ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మోదీ గుర్తుచేశారు. సాధ్యమైనంత త్వరగా శాంతి నెలకొనాలని కోరుకుంటున్నా మని, అందుకోసం తమ వంతు సహకారం కచ్చితంగా అందిస్తామని తేల్చిచెప్పారు. వివాదాలు, ఘర్షణలను చర్చలు, దౌత్య మార్గాల్లో పరిష్కరించుకోవాలన్నదే భారత్ విధానమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఏడు రంగాల్లో వ్యూహాత్మక సహకార ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. యూఏఈ పర్యటనలో భాగంగా ఇంధనం, రక్షణ, మౌలిక సదుపాయాలు, షిప్పింగ్, అధునాతన సాంకేతికత వంటి రంగాల్లో ముఖ్యమైన ఒప్పందాలు కుదిరాయని మోదీ సోషల్ మీడియాలో పోస్టుచేశారు. ఇది భారత్--యూఏఈ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త ఊపునిచ్చిందని తెలిపారు. భారత్‌లో భారీగా పెట్టుబడులకు యూఏఈ సిద్ధం కావడం రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని వివరించారు. యూఏఈలో సంక్షిప్తమైన, అత్యంత ఫలవంతమైన పర్యటన జరిగిందన్నారు. భారత్-యూఏఈ మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై తన సోదరుడు అల్--నహ్యాన్‌తో చర్చించానని పేర్కొన్నారు. ఈ పర్యటన ఫలితాలు ఇరుదేశాల స్నేహాన్ని మరింత బలోపేతం చేసి, అభివృద్ధి శ్రేయస్సుకు దోహదపడతాయని విశ్వసిస్తున్నట్లు ఉద్ఘాటించారు. అంతకుముందు అబూదాబీ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మోదీకి అల్--నహ్యాన్ స్వయంగా స్వాగతం పలికారు. మోదీ పర్యటనకు యూఏఈ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు దీన్నిబట్టి స్పష్టమవుతోంది.

**ఓడల మరమ్మతుల్లో నైపుణ్యాభివృద్ధి**

భారతదేశ వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను పరిరక్షించే బాధ్యత కలిగిన ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్స్ లిమిటెడ్ వ్యూహాత్మక సహకారమే లక్ష్యంగా అబుదాబీ నేషనల్ ఆయిల్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. దీనివల్ల భారత్‌కు ఇంధన భద్రత చేకూరుతుంది. భారతదేశ పెట్రోలియం నిల్వలను పెంపొందించడంతోపాటు ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ నిల్వలను బలోపేతం చేయడానికి అబూదాబీ సంస్థ సహకరిస్తుంది. ఇండియాకు ఎల్పీజీ దీర్ఘకాలిక సరఫరా, ఆర్థిక స్థిరత్వం, ఇంధన భాగస్వామ్యం లక్ష్యంగా ఎల్పీజీ రంగంలో వ్యూహాత్మక సహకార ఒప్పందంపై సంతకాలు జరిగాయి. రక్షణ పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేయడం, నూతనఆవిష్కరణలను ప్రోత్సహించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవడం, జాతీయ, ప్రాంతీయ భద్రతను పటిష్టం చేయడం లక్ష్యంగా వ్యూహాత్మక రక్షణ భాగస్వామ్యానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పైనా సంతకాలు చేశారు. గుజరాత్‌లో ఓడ మరమ్మతు కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి, ఓడరేవులు, తీరప్రాంత మౌలిక సదుపాయాలను పెంపొందించడానికి మరో ఒప్పందం కుదిరింది. ఓడల మరమ్మతుల్లో నైపుణ్యాభివృద్ధికి సంబంధించి ఇంకో ఒప్పందం కుదుర్చుకున్నారు. భారత్‌లో ఏఐ పరిజ్ఞానాన్ని ముందుకు తీసుకెళ్లడమే ధ్యేయంగా ఒక సూపర్ కంప్యూటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి ఆరో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఇండియాలో 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సంబంధించినది ఏడో ఒప్పందం. ప్రధాని మోదీ పట్ల యూఏఈ ప్రభుత్వం తన గౌరవాన్ని చాటుకుంది. మోదీ ప్రయాణిస్తున్న విమానం యూఏఈ గగనతలంలోకి ప్రవేశించిన తర్వాత యూఏఈకి చెందిన ఎఫ్--16 యుద్ధ విమానం ఎయిర్‌పోర్టు దాకా ఎస్కార్ట్‌గా వచ్చింది. ఇది భారతీయులందరికీ దక్కిన గౌరవమని మోదీ యూఏఈ అధ్యక్షుడితో చెప్పారు. ఎయిర్‌పోర్టులో తనకు స్వయంగా స్వాగతం పలికిన అల్--నహ్యాన్‌కు మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెట్రో మంట

(మొదటి పేజీ తరువాయి)

గురిచే శాయి. దీంతో పెట్రోల్ బంక్‌ల వద్ద భారీ బారులు తీరారు. కొన్ని బంకుల్లో నోస్టాక్ బోర్డులు పెట్టడం, మరికొన్ని బంకులను బం ద్ పెట్టడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో లీటర్ పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14 చొప్పున పెంచాయి. హైదరాబాద్‌లో లీట రు పెట్రోల్ ధర ఇప్పుడు రూ.110.89 కాగా, లీటరు డీజిల్ ధర రూ.98.90గా నిర్ణయించారు. దేశంలోనే అత్యధికంగా హైదరాబా ద్‌లో లీటర్ పెట్రోల్‌పై రూ.3.39, డీజిల్‌పై రూ.3.26 మేర ధరలు పెరిగాయి. పెట్రోలు ధరలు పెరగడం వల్ల ప్రయాణ ఖర్చులు, వస్తువుల ధరల పెరుగుదల, రవాణా ఖర్చులు మొదలైన వాటిల్లో కూడా మార్పు లు చోటుచేసుకుంటాయి.

## నీటి వృథాను అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. 2024 తో పోల్చి చూసినపుడు 2025లో జలాల వినియోగం 45.93 శాతం నుండి 46.86 శాతానికి పెరిగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. భూగర్భ జలాల సంరక్షణ అనేది ఒక ఉద్యమంలా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకునేం దుకుగాను ఇంకుడుగుంతల నిర్మాణాన్ని ఇబ్బడ ముబ్బడిగా ప్రోత్సాహించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పరిమాణాలని నిరంతరం గుర్తించేందుకు 1,771 పైజోమీటర్లను వినియోగి స్తున్నట్లు వెల్లడించారు. పరిశ్రమలు, మైనింగ్ యూనిట్లు, అపార్టుమెంట్లు, ప్యాకే జ్డ్ డ్రింకింగ్ వాటర్ యూనిట్లకు భూగర్భ జలాల వినియోగానికి అనుమతులు ఇవ్వడం ద్వారా వినియోగ చార్జీల రూపంలో 25.80 కోట్లు గడించినట్లు ఆయన తెలిపారు. జాతీయ హైడ్రాలజీ ప్రాజెక్టు అమలులో ఉత్తమ పనితీరు కనబర్చిన శాఖల్లో తెలంగాణ గ్రౌండ్ వాటర్ విభాగం గుర్తింపు పొందడం అభినందనీయ మని, భూగర్భ జలాల నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కృత్రిమ మేధస్సుతో సత్ఫలితాలు సాధించాలని, మంత్రి అధికారులను ఆదేశించారు.

## భేషజాలకు పోవద్దు

### సనత్‌నగర్ టిమ్స్‌ను సందర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, మే 15: కార్పొరేట్ ఆస్పత్రులను తలదన్నేలా 1,200 కోట్లతో ఒక్కో టిమ్స్ ఆస్పత్రి నిర్మాణానికి కేసీఆర్ శ్రీకారం చుట్టారని.. వాటి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం భేషజాలకు పోవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. టిమ్స్ ఆస్పత్రులను వెంటనే అందుబాటులోకి తీసుకురావా లన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు ప్రపంచస్థాయి వైద్యం అం దించాలనే లక్ష్యంతో టిమ్స్ హాస్పిటల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. గతంలో గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ ఆసుపత్రులే ప్రధాన ఆధారమైతే, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యాధునిక టిమ్స్ హాస్పిటల్స్ అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఏయిమ్స్ స్థాయి వైద్యం అందించేలా టిమ్స్‌ను ఆలోచించి రూపకల్పన చేశామన్నారు. శుక్రవారం సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిని సందర్శించి వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సనత్‌నగర్ టిమ్స్ కోసం 22 ఎకరాల విస్తీర్ణాన్ని వినియోగించామని, అత్యాధునిక టెక్నాలజీ, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో హాస్పిటల్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు పోటీగా పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం టిమ్స్‌ను తీసుకువచ్చిందన్నారు. హైదరాబాద్‌లో సనత్‌నగర్, ఎల్బీనగర్, ఆల్వాల్ ప్రాంతాల్లో టిమ్స్ హాస్పిటల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ఈ ఆసుపత్రులను ప్రారంభిస్తే ఎక్కడ బీఆర్ఎస్‌కు మంచి పేరు వస్తుందోనని, భేషజాలకు పోవద్దని ఆయన చెప్పారు.

వరంగల్‌లో 2,000 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రిని, నిమ్స్ ఆసుపత్రిని కూడా భారీ స్థాయిలో విస్తరణ చేపట్టినట్టు వివరించారు. సనత్‌నగర్ టిమ్స్‌లో మొ త్తం మూడు బ్లాకులు నిర్మించామని తెలిపా రు. 300 ఐసీయూ బెడ్స్‌తో అత్యవసర వై ద్య సేవలు అందుబాటులో ఉంటాయని పే ర్కొన్నారు. రోగుల బంధువుల కోసం ప్రత్యే క ధర్మశాల ఏర్పాటు చేశామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఈ ఆసుపత్రి రెండేళ్ల క్రితమే పూర్తయ్యేది అని వ్యా ఖ్యానించారు. 16 అత్యాధునిక ఆపరేషన్ థి యేటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

## జూన్ 21న మళ్లీ నీట్

న్యూఢిల్లీ, మే 15: నీట్ యూజీ పరీక్ష మళ్లీ జూన్ 21న జరుగుతుందని, ఈ పరీ క్షా సమయాన్ని 15 నిమిషాలపాటు పొడిగించామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శుక్రవారం ప్రకటించారు. మే 3న నిర్వహించిన నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకల దృష్ట్యా చేపట్టిన సంస్కరణలలో భాగం గా, వచ్చే ఏడాది నుంచి ఈ వైద్య ప్రవేశ పరీక్ష కంప్యూటర్ ఆధారితంగా నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, నీట్‌యూజీ అవకతవకలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇలా ఉండగా, నీట్ పేపర్ లీక్‌లో కీలక సూత్రధారి, కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు, కెమిస్ట్రీ లెక్చరర్ పీవీ కులకర్ణిని పూణెలో సీబీఐ అరెస్ట్ చేసింది. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు జరుగుతున్న సన్నాహా లను సమీక్షించేందుకు గురువారం రాత్రి మంత్రి ప్రధాన్ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ప్రధాన్ స్పష్టం చేశారు. నీట్ నిర్వహణలో ఎటువంటి అవకతవకలు బయటపడినా సహించబోమని హెచ్చరించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. మే 3న నిర్వహించిన 'నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్' (అండర్ గ్రాడ్యుయేట్) పరీక్షా ప్రక్రియలో అవకతవకలు జరగడంతో ఆ పరీక్ష రద్దు చేశామన్నారు. మళ్లీ నీట్‌ను జూన్ 21న నిర్వహిస్తామని, ఈ పరీక్షా సమయాన్ని 15 నిమిషాలు పొడిగించినట్లు ప్రధాన్ తెలిపారు. 'మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగాల్సిన ఈ పరీక్ష, ఇప్పుడు సాయంత్రం 5:15 గంటల వరకు కొనసాగుతుందని ఆయన చెప్పారు. అభ్యర్థులు తమకు నచ్చిన పరీక్షా కేంద్రాలను (నగరాలను) మరోసారి ఎంచుకునేందుకు వారం రోజుల అవకాశం ఉంటుందని, ఫీజు కట్టాల్సిన పనిలేదని, జూన్ 14 నాటికి అడ్మిట్ కార్డులు అందుతాయని ఆయన పేర్కొన్నారు. రవాణా ఏర్పాట్ల కోసం కేంద్రం రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటుందని, తాను స్వయంగా ముఖ్యమంత్రులతో మాట్లాడ తానని మంత్రి తెలిపారు. జూన్ 21వ తేదీకి సంబంధించి వాతావరణ సంబంధిత ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కూడా ఎన్టీఏ పరిశీలిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

# 2034 వరకు నేనే సీఎం

(మొదటి పేజీ తరువాయి)

ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు తెలంగాణ ప్రజల కోసం పనిచేస్తానని, 10% జీడీపీ దేశానికి ఇచ్చేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతానని అన్నా రు. ప్రస్తుతం ప్రజలు 'స్విగ్గీ పాలిటిక్స్' కోరుకుంటున్నారని, ఫలాలు తక్షణమే అందాలనే ఆలోచనతో జెన్‌జీ ఉందని, అందుకు అనుగుణంగా రాజకీయంగా ముందుకెళ్లాల్సి ఉంటుందని అన్నారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున రాహుల్ ప్రధాని అభ్యర్థిగా ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన వే2న్యూస్ కాంక్లేవ్--2026లో ఆయన మాట్లాడారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే.. రాహుల్‌కు ప్రధాని కావాలనే లక్ష్యం లేదు.. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉంది. రాహుల్‌గాంధీ లక్ష్యం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే. ప్రధాని కావాలన్న లక్ష్యం ఆయనకు లేదు. కానీ ప్రధాని పదవి తీసుకోవాలని వికారాబాద్ మీటింగ్‌లో రాహుల్‌ను నేను ఒప్పించా. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్‌గాంధీయే. ఈ మేరకు ఇండియా కూటమిని ఒప్పిస్తాం.

**మాట్లాడింది ప్రభుత్వాల సహకారంపైనే..**

ప్ర్రధానిగా మోదీ, సీఎంగా నేను ఓ అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నాం. మేం మైక్‌ల ముందే మాట్లాడుకున్నాం. ఇందులో రహస్యం లేదు. నిధుల కోసం తమతో కలసిరావాలని మోదీ నన్ను అడిగారు. మేం మాట్లాడుకుంది ప్రభుత్వాల సహకారం గురించి మాత్రమే.

**చొరవ ఉంది కానీ గీత దాటను..**

నేను రాహుల్‌గాంధీ నాయకత్వంలో పనిచేస్తా. నేను నా మనసుకు నచ్చినట్టు చేస్తా. అవకాశాల కోసం అవకాశవాదిగా మారను. కొంతమంది ఓటమికి కుంగిపోతారు. గెలుపునకు పొంగిపోతారు. కానీ ప్రజాప్రతినిధిగా నా ఆలోచనలో నాకు స్పష్టత ఉంది. నిబద్ధతతో పార్టీలో చేరాననే గాంధీ కుటుంబం నాకు అవకాశమిచ్చింది. సోనియా, రాహుల్, ప్రియాంకల వద్ద నాకు చొరవ ఉంది. కానీ నా గీత నేను దాటను.

**అప్పుడూ ఇప్పుడూ ఒకే ఇంట్లో..**

జెడ్పీటీసీగా ఉన్నప్పుడు ఏ ఇంట్లో ఉన్నానో సీఎం అయ్యాక కూడా అదే ఇంట్లో ఉన్నా. ఇందిరమ్మ ఇంట్లో ఉన్న వెద్మ బొజ్జు, రూపాయి చేతిలో లేని మందుల సామేల్‌ను ఎమ్మెల్యేలను చేశాం. కష్టపడ్డ నేతలకు నామినేటెడ్ పోస్టులిస్తున్నాం. చాకలి ఐలమ్మ కుటుంబం, శ్రీకాంతాచారి కుటుంబం, కోదండరాం, ఆకునూరి మురళి ఇలా అందరిని గుర్తు పెట్టుకుని పదవులు ఇచ్చాం.

**ప్రజల సమస్యలపై అవగాహన ఉంది..**

జీవితంలో నేను చాలా సౌకర్యంగా ఉన్నా.. 100 శాతం సంతృప్తితో ఉన్నా. భవిష్యత్తు తరాల కోసం ఏదైనా చేయాలన్నదే నా ఆలోచన. ముఖ్యమంత్రి అయ్యేంత వరకు 17 ఏళ్ల పాటు ప్రతిపక్షంలోనే ఉన్నా. ప్రజా సమస్యలపై అవగహన ఉంది. సీఎంగా వ్యవస్థలను పట్టాలెక్కించాల్సిన బాధ్యత నాపై ఉంది. గతంలో కులాలు, మతాల వారీగా పాఠశాలలు ఏర్పాటు చేశారు. ఇది కుల వ్యవస్థను ప్రోత్సహించినట్లే కదా? నేను సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాను. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో అన్ని కులాలు, మతాల విద్యార్థులుంటారు. రాష్ట్రంలో గంజాయి నిర్మూలించాలనుకుంటున్న నన్ను విలన్‌లా చూస్తున్నారు. డ్రగ్స్ తీసుకుంటే ఏ కీలుకు ఆ కీలు తీస్తా.

**మూసీ ప్రక్షాళన ఆగదు..**

ఎవరు అడ్డువచ్చినా మూసీని ప్రక్షాళన చేస్తాం. నగరాలను కలుషితం చేస్తే మరిచిపోతారు కాని నీటి వనరులను కలుషితం చేస్తే ఎప్పటికీ మరిచిపోరని జపాన్‌లో ఒక సామెత ఉంది. యుద్ధం జరిగినప్పుడు కొందరు అమాయకులు కూడా చనిపోతారు. యుద్ధ నీతే అది. ఆక్రమణలదారులకు ముందే నోటీసులు ఇస్తున్నాం. ఎవరూ మూసీ మురికిలో ఉండాలని కోరుకోరు. వారసత్వంగా సీఎం పదవి వస్తదని కొందరు కలలు కన్నారు.. బుర్రలేని లేని వాళ్లు టెండర్లు, కాంట్రాక్టులు మాత్రమే చూస్తారు.. టెండర్లు ఇచ్చి కమీషన్లు తీసుకునే వారి ఆలోచన వేరే ఉంటుంది. నా దగ్గరకి వచ్చి నీకు ఇంత ఇస్తాం పని చేయి అని చెప్పే ధైర్యం ఎవరూ చేయలేదు. రోజుకు 18 గంటలు అధికారులతో సమీక్షలు చేస్తున్నా. నా ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తారు. ప్రతిపక్షం కాదు. వారసత్వంగా ముఖ్యమంత్రి పదవి వస్తదని కొందరు కలలు కన్నారు. నేను వాస్తవంలో ఉంటా. ఊహాజనితమైన ప్రపంచంలో ఉండను.

**అలాగైతే పోక్సో కేసు ఎందుకు పెడతాం..**

మేం అధికారంలోకి వచ్చాక మహిళలపై నేరాలు నియంత్రించాం. ఈ నెల 8వ తేదీన రాత్రి మైనర్ బాలిక తల్లి ఒకరు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు. 9 తేదీన విచారణ ప్రారంభించి సెక్షన్లు కూడా మార్చి కేసు పెట్టాం. 11 వ తేదీన సెక్షన్లు సవరించి వెంటనే నోటీసులు జారీ చేశాం. ఇదే వ్యవహారంలో బండి సంజయ్ కుమారుడు కరీంనగర్‌లో ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదులను బేరీజు వేసుకుని అమ్మాయి స్టేట్‌మెంట్‌ను తీసుకొని నోటీసులిచ్చారు. ఈ కేసులో ఎలా పడితే ఎలా చేయడానికి వీల్లేదు. నేను సహాయ పడాలనుకుంటే పోక్సో కేసు పెట్టం కదా? బండి సంజయ్‌కి, బీఆర్ఎస్ మధ్య ఎక్కడ చెడిందో నాకు తెలియదు. కేటీఆర్‌కి, బండి సంజయ్‌కి మధ్య ఏముందో నాకు తెలియదు. కానీ ఎవరైనా తప్పు చేసిన వారిని చట్టప్రకారం శిక్షిస్తాం. సినిమా వాళ్లు, రాజకీయ నాయకులు ఎవరైనా నాకు మినహాయింపులు లేవు.

**బండి సంజయ్ తీరు సరికాదు..**

ఆ అమ్మాయికి రెండు బర్త్ సర్టిఫికెట్లు ఉన్నాయి. అవన్నీ పోలీసులు విచారించాలి. ఒకరోజు ఆలస్యమైనా శిక్ష నుంచి తప్పించుకోలేరు. మేము సత్రం నడపడం లేదు.. ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. మా ప్రభుత్వం బాధితులకు 100% అండగా ఉంటుంది. కుమారుడి విషయంలో బండి సంజయ్ తీరు నైతికంగా సరైంది కాదు. ఆయన ధైర్యంగా ఎదుర్కోవాలి. కొడుకును తెచ్చి పోలీసులకు అప్పగించాలి.

# ప్రజాస్వామ్యమా? ధనస్వామ్యమా?

## కలుషితమవుతున్న ఎన్నికల మూలాలు – ప్రక్షాళన ఎప్పుడు

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,తీర్పు ప్రజా భైంసా) మే 15**



భారతదేశం.. సుమారు 140 కోట్ల జనాభా కలిగిన ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ నిర్వహించే ఎన్నికలను మానవ చరిత్రలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియగా వర్ణిస్తారు. దాదాపు 100 కోట్ల మంది ఓటర్లు, లక్షలాది మంది పోలింగ్ సిబ్బంది, మంచు పర్వతాల నుండి మారుమూల ద్వీపాల వరకు విస్తరించిన యంత్రాంగం.. ఈ సంఖ్యలు చూస్తే గర్వంగానే ఉంటుంది. వృద్ధులను డోలీల్లో మోసుకుంటూ వచ్చి ఓటు వేయించే దృశ్యాలు ప్రజాస్వామ్యంపై ప్రజలకున్న నమ్మకాన్ని చాటిచెబుతాయి. అయితే, ఈ భారీ సంఖ్యల వెనుక వ్యవస్థను లోలోపల తొలుస్తున్న కొన్ని తీవ్రమైన సవాళ్లు దాగి ఉన్నాయి. ఎన్నికల ప్రక్రియ యొక్క సమగ్రత ఇప్పుడు పరీక్షా ఘట్టంలో ఉంది. ఓటు అనేది పౌరుడి ఆయుధం కావాల్సింది పోయి, నేడు రాజకీయనాయకుల అంగబలం, అర్థబలం ముందు మోకరిల్లుతోంది. లోతైన పరిశీలన చేస్తే, మన ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత అనేది ఒక కలగానే మిగిలిపోతోందన్న సత్యం బోధపడుతుంది.

### ఎన్నికల బాండ్ల మాటున చీకటి విరాళాలు – పారదర్శకతకు పాతర

ఎన్నికల వ్యవస్థలో అత్యంత ప్రమాదకరమైన అంశం 'డబ్బు ప్రభావం'. అభ్యర్థుల ఖర్చుపై ఎన్నికల కమిషన్ పరిమితులు విధిస్తున్నప్పటికీ, రాజకీయ పార్టీల ఖర్చుపై ఎటువంటి అడ్డు అదుపు లేదు. ప్రచార ర్యాలీలు, విలాసవంతమైన విమాన ప్రయాణాలు, భారీ హోర్డింగ్‌లు ఎన్నికలను ఒక కార్పొరేట్ మార్కెటింగ్ కసరత్తుగా మార్చేశాయి. ముఖ్యంగా గతంలో ప్రవేశపెట్టిన 'ఎన్నికల బాండ్లు' వంటి విధానాలు పారదర్శకతకు గొడ్డలి పెట్టుగా మారాయని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. వేల కోట్ల రూపాయల విరాళాలు ఏ సంస్థల నుండి వస్తున్నాయో ప్రజలకు తెలియకుండా పోవడం ప్రజాస్వామ్య ప్రాథమిక సూత్రాలకే విరుద్ధం. విరాళాల వెల్లడిలో ఉన్న గోప్యత వల్ల అధికారంలో ఉన్న పార్టీలకు లబ్ధి చేకూరుతూ, సమాన అవకాశాలు దెబ్బతింటున్నాయి. ఏ రాజకీయ పార్టీకి ఎవరు నిధులు ఇస్తున్నారో తెలియని పరిస్థితిలో, రేపు ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ సంస్థలకు కొమ్ముకాస్తుందన్న భయం సామాన్య పౌరుడిలో కలగడం సహజం. ధనబలం పెరిగిన చోట పేదవాడి గొంతు నొక్కబడుతుందన్నది జగమెరిగిన సత్యం.

### చట్టసభల్లో నేరస్తుల కొలువు – శాసనకర్తలే చట్టాన్ని ఉల్లంఘిస్తే?

అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ గణాంకాల ప్రకారం, ప్రస్తుత పార్లమెంట్ సభ్యులలో 40 శాతం కంటే ఎక్కువ మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. వీరిలో హత్యలు, కిడ్నాప్‌ల వంటి తీవ్రమైన అభియోగాలు ఎదుర్కొంటున్న వారు కూడా ఉండటం ఆందోళనకరం. న్యాయ ప్రక్రియలో ఉన్న జాప్యాన్ని ఆసరాగా చేసుకుని, నేర చరిత్ర ఉన్నవారు చట్టసభల్లోకి ప్రవేశించి చట్టాలను రూపొందిస్తున్నారు. "నిజం నిరూపితమయ్యే వరకు నిరపరాధి" అనే సూత్రం ఇక్కడ నేరస్తులకు కవచంలా మారుతోంది. చట్టాన్ని ఉల్లంఘించే వారే శాసనకర్తలుగా మారడం వల్ల వ్యవస్థపై సామాన్య పౌరుడికి నమ్మకం సడలుతోంది. నేరస్తులు చట్టసభల్లోకి రావడం వల్ల రాజకీయాల్లో నైతిక విలువలు నశించి, కండబలం, ధనబలం రాజ్యమేలుతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆలోచన రావడమే గగనమైపోతుంది. నేరచరితులకు టిక్కెట్లు ఇచ్చే పార్టీలు ప్రజాస్వామ్యానికి సమాధి కడుతున్నాయని చెప్పక తప్పదు.

### ఉచితాల సంస్కృతి – పౌర స్పృహను తుంచేస్తున్న ప్రలోభాలు

ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓటు వేయడం మాత్రమే కాదు, ఆ ఓటు వెనుక ఒక స్పష్టమైన అవగాహన ఉండాలి. దురదృష్టవశాత్తు మన విద్యా వ్యవస్థలో 'పౌర విద్య'కు తగిన ప్రాధాన్యత లేదు. ఫలితంగా యువ ఓటర్లు తమ హక్కుల పట్ల, బాధ్యతల పట్ల పూర్తి అవగాహన లేకుండా ఉంటున్నారు. ఈ శూన్యాన్ని రాజకీయ పార్టీలు 'ఉచితాల'తో భర్తీ చేస్తున్నాయి. తక్షణ ప్రయోజనాల కోసం ఇచ్చే నగదు బదిలీలు, గిఫ్టులు దీర్ఘకాలిక పాలనా పరమైన సమస్యలను,కప్పివేస్తున్నాయి.ఓటు అనేది ఒక నైతిక బాధ్యత నుండి ఒక 'లావాదేవీ'గా మారిపోతోంది. సిద్ధాంతాల కంటే ఉచితాలే ఎన్నికల ఫలితాలను శాసిస్తున్నాయి. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా తీరని భారాన్ని మోపుతోంది. అభివృద్ధి కంటే పంపిణీకే ప్రాధాన్యత పెరిగితే దేశ భవిష్యత్తు అంధకారమౌతుంది. ఓటును అమ్ముకునే పరిస్థితి వచ్చినప్పుడు, ప్రజలు పాలకులను ప్రశ్నించే నైతిక హక్కును కోల్పోతారన్న నిష్ఠుర సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.ప్రలోభాలకు లొంగిన ఓటు ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేస్తుంది.

### వలస జీవుల మూగ వేదన – నిశ్శబ్దంగా జరుగుతున్న హక్కుల హరణం

దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వలస కూలీలు మరియు గిగ్ వర్కర్లు ఎన్నికల సమయంలోఅదృశ్యమవుతున్నారు.సుమారు కోట్లాది మంది ప్రజలు ఉపాధి కోసం ఇతర నగరాలకు వలస వెళ్తున్నారు. ఓటు వేయడానికి తమ సొంత గ్రామాలకు వెళ్లే ఆర్థిక స్తోమత లేక వారు తమ ప్రాథమిక హక్కును వినియోగించుకోలేకపోతున్నారు. ఇది ఒక రకమైన 'నిశ్శబ్ద ఓటు హక్కు హరణం'. టెక్నాలజీ అభివృద్ధి చెందిన ఈ కాలంలో పోర్టబుల్ ఓటింగ్ లేదా రిమోట్ ఓటింగ్ సౌకర్యం కల్పించకపోవడం మన వ్యవస్థ వైఫల్యమే. ఈ 140 కోట్ల జనాభాలో ప్రతి ఒక్క ఓటు విలువైనదేనని గుర్తించినప్పుడు మాత్రమే నిజమైన ప్రజాస్వామ్యం సాకారమవుతుంది.వలస కూలీల భాగస్వామ్యం లేని ఎన్నికలు అసంపూర్ణమైనవే అవుతాయి.వారి గొంతును చట్టసభల్లో వినిపించే అవకాశం కల్పించడం వ్యవస్థల బాధ్యత.

### ప్రపంచ దేశాల గుణపాఠాలు – సంస్కరణల దిశగా గట్టి అడుగులు

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఇలాంటి సమస్యలను ఎదుర్కొని సంస్కరణల వైపు అడుగులు వేశాయి. బ్రెజిల్ అవినీతి నిరోధానికి కార్పొరేట్ విరాళాలపై పూర్తి నిషేధం విధించింది. ఆస్ట్రేలియా నిర్బంధ ఓటింగ్ విధానాన్ని అమలు చేస్తూ పౌరుల భాగస్వామ్యాన్ని గరిష్ట స్థాయికి చేర్చింది. జర్మనీ ప్రచార ఖర్చులపై కఠినమైన పరిమితులు మరియు పారదర్శకమైన ప్రభుత్వ నిధుల కేటాయింపు ద్వారా నైతికతను పాటిస్తోంది. దక్షిణ కొరియా విరాళాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచే విధానాన్ని అమలు చేస్తోంది. ఈ దేశాల నుండి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. కేవలం అతిపెద్ద ప్రజాస్వామ్యం అని విర్రవీగడం కంటే, అత్యుత్తమ ప్రజాస్వామ్యంగా నిలవడమే మన లక్ష్యం కావాలి. ఇతర దేశాల స్ఫూర్తితో మన వ్యవస్థలో ఉన్న కలుషితాన్ని తొలగించాల్సిన సమయం ఆసన్నమైంది.

### వ్యవస్థ ప్రక్షాళనే ఏకైక మార్గం

ప్రజాస్వామ్యం అనేది కేవలం ఎన్నికల సమయాన వచ్చే హంగామా కాదు; అది పౌరుల నమ్మకంపై ఆధారపడిన పవిత్రమైన వ్యవస్థ.ఎన్నికల సమగ్రత అనేది ఒక లగ్జరీ కాదు, అది ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిది.140 కోట్ల మంది ఆకాంక్షలు ధన బలం లేదా నేర ప్రవృత్తిలో మునిగిపోకుండా చూడాల్సిన బాధ్యత నేడు ప్రభుత్వం, వ్యవస్థలు మరియు పౌరులపై ఉంది. నిధుల పారదర్శకత, నేరస్తులపై కఠిన ఆంక్షలు, సాంకేతికతతో కూడిన ఓటింగ్ సంస్కరణలు తక్షణమే చేపట్టాలి. సంస్కరణలు కేవలంచర్చలకే పరిమితం కాకుండా ఆచరణలోకి వచ్చినప్పుడే భారతదేశం ప్రపంచంలోనే అత్యుత్తమ మరియు నిష్పక్షపాత ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందుతుంది. లేనిపక్షంలో ప్రజాస్వామ్యం పేరుతో ఒక కృత్రిమ వ్యవస్థ మాత్రమే మిగిలిపోతుంది.ఆ పరిస్థితి రాకుండా ఉండాలంటే అటు ఎన్నికల కమిషన్,ఇటు సుప్రీంకోర్టు మరియు పౌర సమాజం సమన్వయంతో గట్టిగా పోరాడాలి. నిజమైన మార్పు బ్యాలెట్ బాక్సుల నుండి కాదు, వ్యవస్థల ప్రక్షాళన నుండి మొదలుకావాలి. అప్పుడే 140 కోట్ల భారతీయుల ఆత్మగౌరవం నిలబడుతుంది.

**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ 9848559863**

# బండి భగీరథ ను తక్షణమే అరెస్టు చేయాలి

- కేంద్ర మంత్రి పదవి నుండి బండి సంజయ్ ని తక్షణమే బర్తరఫ్ చేయాలి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) మే 15**



ఇల్లందు :బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ మైనర్ బాలికకు బలవంతంగా డ్రగ్స్ ఇచ్చి పలుమార్లు అత్యాచారం చేసినా నేటిగా అరెస్టు చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని తక్షణమే అరెస్టు చేయాలని పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు యదళ్ళపల్లి సావిత్రి,కొమరారం సర్పంచ్ అజ్మీర బిచ్చ,పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా కొమరారం గ్రామ కార్యదర్శి వాంకుడోత్ శంకర్,పి వై ఎల్ జిల్లా నాయకులు తెలుగు శాంతారావు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎంఎల్ ప్రజాపంథా అనుబంధ సంఘాలు పిఓ డబ్ల్యూ పి డి స్ యు పి వై ల్ టి యు సి ఐ ఏ ఐ యు కె స్ అరుణోదయ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బండి సాయి భగీరథ దిష్టిబొమ్మను కొమరారం అంబేద్కర్ సెంటర్ లో దగ్ధం చేశారు. అనంతరం భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక విలువలను కాపాడాలని, బండి సాయి భగీరథం తక్షణమే అరెస్టు చేయాలని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కు వినతి పత్రం ఇచ్చి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పి ఓ డబ్ల్యు నాయకురాలు కోరం ముత్తక్క అధ్యక్షత వహించగా యదళ్ళపల్లి సావిత్రి,అజ్మీర బిచ్చ,కాంపాటి పృథ్వీ, వాంకుడోత్ శంకర్,వెలుగు శాంతా రావులు ప్రసంగించారు. మైనర్ బాలికను మానసికంగా బెదిరించి, అత్యాచారానికి పాల్పడి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫోక్సో కేస్ నమోదైన బండి భగీరథ్ ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, కొడుకుని కాపాడుకోవడానికి బాధిత కుటుంబాన్ని బెదిరిస్తూ, తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మంత్రి పదవి నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మే 8 వ తారీకున బండి భగీరథ్ పై పోక్సో కేసు నమోదై ఏడు రోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ అరెస్టు చేయడంలో సంబంధిత పోలీస్ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నదని ప్రశ్నించారు.దేశంలోని చట్టాలు, న్యాయాలు,పేదోడికి మాత్రమే వర్తిస్తున్నాయని, డబ్బున్నోడికి మాత్రంచుట్టంగామారుతు న్నాయనడానికి బండి భగీరథ ఘటనే నిదర్శనం అని తీవ్రంగా ఆక్షేపించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీకి మహిళల రక్షణ పట్ల, భేటీ పడావో భేటీ బచావో పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే బండి సంజయ్ ని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనాన్ని వీడి మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని, వారికి బండి సంజయ్ కుటుంబం నుండి రక్షణ కల్పించాలని కోరారు. మైనర్ బాలిక కుటుంబంతో సంబంధం లేకుండా ఆమె ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ, ఆమె వ్యక్తిగత,కుటుంబ పరువు ప్రతిష్టలను బజారుకీడుస్తున్న వారిపైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైనర్ బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా, ప్రత్యక్ష ఆందోళనలు చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ, బెదిరింపులకు పాల్పడటం చాలా దుర్మార్గం అన్నారు. మైనర్ బాలిక కుటుంబం పై బండి భగీరథ కుట్రపూరితంగా పెట్టిన అక్రమ కేసును వెంటనే కొట్టివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఇతర విద్యార్థి, ప్రజా సంఘాల ను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీత ఫలప చార్లీ, చొప్పదండి రాములు, సమ్మయ్య, సాంబార్ జగ్గులు మహిళా సంఘం నాయకులు లక్ష్మక్క, యమున, సుశీల,కమలమ్మ పి డి యస్ యూ విద్యార్థి సంఘం నాయకులు చాందావత్ శ్రావణ్, శృతి, లహరి పి వై ఎల్ నాయకులు రమేష్, కాంపాటి వెంకన్న,మోడెం తిరుపతి, మహేష్ ప్రజాపంథా నాయకులు బుర్ర రాఘవులు, దారావత్ దేవ, తనకం సత్యం, కోట శేష్,పల్లె రాములు, పి వై ఎల్ కొమరారం గ్రామ అధ్యక్షులు బాదావత్ రమేష్,ఎ. రమేష్,ఎ.సక్రం, బాలు, సతీష్, కోడి కృష్ణ, నరసింహారావు, కుంజ కృష్ణ పాల్గొన్నారు



# వ్యవసాయ సహకార సంఘం

- పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి
- కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 15**

నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రం మరియు అంబకంటి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్,ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకే విక్రయించుకోవాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టోకెన్ నంబర్ల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని,అధికారులకు,ఆదేశించారు.అలాగే రైతులందరినీ సమన్వయం చేసుకుంటూ కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని,కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా చూడాలని,హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత అధికారులపై కఠినచర్యలు,తీసుకుంటామనిఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో కుంటాల మండల బిజెపి కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐ ప్రవేశాలకు మే 25 నుంచి దరఖాస్తులు

- సాంకేతిక కారణాలతో ప్రక్రియ వాయిదా
- ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మల్లికార్జున స్వామి

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 15:**

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటీఐలు), ఏటీసీలలో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాల కోసం మే 25 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎన్. మల్లికార్జున స్వామి తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ఎస్ఎస్‌సీ మెమో, బోనాఫైడ్, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్, టీసీ తదితర ధ్రువపత్రాలను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 14 నుంచి ప్రారంభం కావాల్సిన దరఖాస్తుల ప్రక్రియ సాంకేతిక కారణాల వల్ల మే 25కు వాయిదా పడిందన్నారు. అభ్యర్థులు మే 25 నుంచి జూన్ 8 వరకు ×౹× తెలంగాణ అధికారిక వెబ్‌సైట్? ద్వారా రూ.100 వెరిఫికేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 2026 ఆగస్టు 1 నాటికి 14 సంవత్సరాలు పూర్తి అయిన అభ్యర్థులు ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ సొంత మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీలనే ఉపయోగించాలని, అడ్మిషన్ సమయంలో నమోదు చేసిన వివరాలను కోర్సు పూర్తయ్యే వరకు మార్చకూడదని సూచించారు. మార్పులు చేసిన పక్షంలో అడ్మిషన్ రద్దు అయ్యే అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి అభ్యర్థికి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ సంఖ్యలో ఐటీఐలను ఆప్షన్లుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# అక్రమ పశువుల రవాణా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు

- జిల్లావ్యాప్తంగా చెక్‌పోస్టులు,ప్రత్యేక తనిఖీలు: మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 15**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం మంచిర్యాల జోన్ పరిధిలోని గోరక్షక్ సభ్యులతో మంచిర్యాల పట్టణ కేంద్రంలోని ఎం కన్వెన్షన్ హాల్‌లో పశువుల అక్రమ రవాణా నిరోధంపై సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చట్టపరమైన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పోలీస్ శాఖ చేపడుతున్న చర్యల గురించి డీసీపీ వివరించారు.డీసీపీ మాట్లాడుతూ.. పశువుల అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా గోరక్షక్ సభ్యులతో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాల ప్రకారం ఆవులు, దూడలను వధించడం నిషేధించబడిందని పేర్కొన్నారు.అలాగే పశువులు లేదా ఇతర మూగజీవాలను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించే సమయంలో వాటికి ఎలాంటి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని చెప్పారు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ యాక్ట్,కౌస్లాటర్ యాక్ట్, భారతీయ న్యాయ సంహిత బీఎన్ఎస్, చట్టాల కింద కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. గోరక్షక్ పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు.సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, వాస్తవాలు నిర్ధారించకుండా వాటిని పంచుకోవద్దని ప్రజలకు సూచించారు. ఎవరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే రామగుండం పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656597, డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.పశువుల రవాణాకు సంబంధించి వెటర్నరీ డాక్టర్ ఆమోదించిన ధ్రువపత్రం తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ఏడు శాశ్వత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు అదేవిధంగా ప్రధాన రహదారులతో పాటు పక్క రాష్ట్రాలు, పక్క జిల్లాల నుంచి వచ్చే మార్గాల్లో సుమారు 15 ఆకస్మిక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.చట్టం ప్రకారం పశువుల అక్రమ రవాణాను అరికట్టడం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజలు, గోరక్షక్ సభ్యులందరి బాధ్యత కూడా అని పేర్కొన్నారు. ఎవరికైనా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే డయల్-100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.మంచిర్యాల జోన్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని తెలిపారు.వాహనాల్లో తరలిస్తున్న పశువుల వివరాలు,వెటర్నరీ డాక్టర్ సర్టిఫికెట్ వివరాలు,ఫోటోలు తీసి ప్రత్యేక గ్రూపుల్లో అప్‌లోడ్ చేస్తున్నామని చెప్పారు.ఈ మొత్తం ప్రక్రియను ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.మంచిర్యాల జిల్లా పారిశ్రామిక ప్రాంతం అనేక ప్రాంతాల ప్రజలకు ఉపాధి కల్పిస్తోందని పేర్కొన్నారు వివిధ ప్రాంతాల ప్రజలు ఇక్కడ కలిసి జీవిస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ,సామరస్య వాతావరణం కొనసాగించడంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు,మీడియా మిత్రులు అందరి సహకారం అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించి సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.

# ఎమ్మార్పీఎస్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జిగా'నక్క సతీష్ మాదిగ ' నియామకం

మందకృష్ణ మాదిగ ఆశయ సాధన లక్ష్యం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 15**



జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇంచార్జిగా జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన నక్క సతీష్ మాదిగ నియమితులయ్యారు. శుక్రవారం జగిత్యాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమల గంగారం జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నక్క సతీష్ సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా ఉద్యమ గళాన్ని వినిపించడంలో సతీష్ కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తన నియామకంపై నక్క సతీష్ స్పందిస్తూ.. "ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా నాయకత్వానికి, సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్ ఆశయాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యం.. నేరాల నియంత్రణే ధ్యేయం





## బెల్లంపల్లి 1 టౌన్ పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 15**

ప్రజల రక్షణ,భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని,శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్నామని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్‌రావు అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఆదేశాల మేరకు,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ పర్యవేక్షణలో శుక్రవారం తెల్లవారుజామున బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెల్లంపల్లి బస్తీ ప్రాంతంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం' నిర్వహించారు. ఇందులో భాగంగా బస్తీలోని అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రాంతానికి కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలను సేకరించడంతో పాటు, సరైన ధ్రువపత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలు,06 ఆటోలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు మాటాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ నేర నిర్మూలన సాధ్యమన్నారు. బస్తీలో అపరిచితులు, నేర చరిత్ర కలిగిన వారు ఆశ్రయం పొందుతున్నట్లు అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు రహస్యంగా సమాచారం అందించాలని కోరారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికా రు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాలనీల స్వీయరక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు పోలీసుల పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 20 మంది పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఉద్యమ కారుల అరెస్ట్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 15.**

- ప్రగతిభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన ఉద్యమకారుల జేఏసీ.!
- రాష్ట్రంలో శుక్రవారం కొనసాగుతున్న ముందస్తు అరెస్టులు.!
- టీ.యూ.ఎస్ జిల్లా అధ్యక్షులు గంగాధర్ చింతల అరెస్టు..

తెలంగాణ రాష్ట్రం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిపాలన ప్రారంభించి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం మాత్రం తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి నట్లే తెలంగాణ ఉద్యమకారులను కూడా మాయమాటలతో మోసం చేయడానికి ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తుందని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర్ చింతల ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ప్రక్రియలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అందులో తెలంగాణ ఉద్యమకారులకు కూడా సముచిత న్యాయం చేస్తామని హామీలు గుప్పించి గద్దెనెక్కిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఉద్యమకారుల సమస్యలపై కార్యాచరణ ప్రారంభించడం శోచనీయమని ఆయన అన్నారు. ఏ ఉద్యమకారులనైతే పావులుగా వాడుకొని గద్దెనెక్కిన ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తే రేపు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని దానికోసం నిన్న మిమ్మల్ని గద్దెనెక్కించిన తెలంగాణ ఉద్యమకారులే రేపు గద్దె దించేందుకు కార్యోన్ముఖులౌతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## అధికార బలంతో న్యాయాన్ని కొనేస్తారా?

- కేంద్ర మంత్రి బండి సంజయ్ తీరుపై మేధావుల ఆగ్రహం
- నిందితుడైన కొడుకు కోసం జడ్జి కుటుంబానికి పదవుల ఎర?
- బాధితురాలికి అన్యాయం చేస్తే సహించం
- డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ హెచ్చరిక

**హైదరాబాద్ , మే 15, (ప్రజాతీర్పు):**

రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి, చట్టాన్ని రక్షించాల్సిన కేంద్ర మంత్రి బండి సంజయ్, తన కుమారుడి అకృత్యాలను కప్పిపుచ్చుకోవడానికి వ్యవస్థలను మేనేజ్ చేయాలని చూడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని సమత సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ ధ్వజమెత్తారు. మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కాపాడేందుకు న్యాయవ్యవస్థపై ఒత్తిడి తీసుకురావడం హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు.

**బేరసారాల రాజకీయం..**

హైకోర్టు జడ్జి మాధవి దేవి భర్త హనుమంత్ రెడ్డికి బార్ కౌన్సిల్ చైర్మన్ పదవి ఇప్పిస్తామనే హామీతో బండి సంజయ్ బెయిల్ కోసం బేరసారాలు సాగిస్తున్నారనే వార్తలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ.. "బాధితురాలి పక్షాన నిలబడాల్సిన కోర్టులు, నిందితుల పరంగా వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది. సాక్షాత్తూ జడ్జి గారే నిందితుడి తరపు లాయర్ల వాదనలకు ప్రాధాన్యత ఇవ్వడం వెనుక ఉన్న రాజకీయం ఏంటో ప్రజలకు అర్థమవుతోంది" అని విమర్శించారు.

**ముసుగులో సనాతన ధర్మం!**

సనాతన ధర్మం పేరుతో రోడ్లెక్కి ర్యాలీలు చేసే నాయకులు, ఒక ఆడబిడ్డకు జరిగిన అన్యాయంపై ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన నిలదీశారు.

డొల్లతనం: "హిందువులంతా ఒక్కటే అని చెప్పే మాటలు కేవలం ఓట్ల కోసమేనా? తోటి హిందూ సోదరికి అన్యాయం జరిగితే ధర్మం ఏమైపోయింది?" అని ప్రశ్నించారు.

పోరాటం: అన్యాయంపై న్యాయం గెలిచే వరకు సమత సైనిక్ దళ్ తన గళాన్ని వినిపిస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థకు అగ్నిపరీక్ష..:డబ్బు, అధికారం ఉన్న వారికి ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు సహించబోరని నగేష్ హెచ్చరించారు. కేంద్ర మంత్రి కుమారుడికి బెయిల్ లభిస్తే న్యాయస్థానాల పట్ల ప్రజల్లో ఉన్న కొద్దిపాటి గౌరవం కూడా అంతరిస్తుందని, ఇది న్యాయవ్యవస్థకు ఎదురైన పెద్ద పరీక్ష అని ఆయన అభిప్రాయపడ్డారు.



## నేటి అర్ధరాత్రి నుండి పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

- సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం
- ఎం,సి,పి,ఐ,యు,పార్టీ జిల్లా కమిటీ డిమాండ్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 15**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం ఎంసీపీఐ పార్టీ కార్యాలయం ఆవరణలో ఎం సిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ నిన్న అర్ధరాత్రి నుంచి దేశవ్యాప్తంగా పెట్రోల్కు లీటరుకు మూడు రూపాయలు పెంచడం అనేది చాలా సిగ్గుచేటు ఎలక్షన్ల ముందు కల్లబొల్లి మాటలు చెబుతూ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచమని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం దినదినానికి పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచడం అనేది సమంజసం కాదని దీనివల్ల ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్ ప్రయాణం తో రెక్కడితే గాని డొక్కాడని ఆటో డ్రైవర్ల బతుకులు రోడ్డు మీద పడుతుంటే ఇంకో పక్క కేంద్ర ప్రభుత్వం లీటర్ డీజిల్ కు మూడు రూపాయలు ధర పెంచడం వల్ల ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ చావాలో బతకాలో తెలియలేని పరిస్థితి ఉందని మూలిగే నక్క పైన తాటిపండు పడ్డట్టు ఉందని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని ఎం సి పి ఐ యు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో తోగరి రాహుల్, శేఖర్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు

## చట్టం ఎవరికి చుట్టం కాదు

- మంత్రి బండి సంజయ్ ని వెంటనే బర్తరఫ్ చేయాలి- మాజీ కార్పొరేటర్ మేకల సునీత డిమాండ్

**(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా) మే 15**




మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథును వెంటనే అరెస్టు చేయాలని గౌతమ్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ డిమాండ్ చేశారు. మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ట్యాంక్ బండ్ వద్ద శుక్రవారం చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆమె పాల్గొని నిరసన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో తెలంగాణ రాష్ట్రంలో మైనర్ బాలికలతో పాటు మహిళలకు రక్షణ లేదని ఆ విధంగా వ్యక్తం చేశారు 8వ తేదీ బండి భగీరథ పై ఫోక్సో కేసు నమోదు అయినప్పటికీ నేటి వరకు ఎందుకు అరెస్టు చేయలేదని ఆమె ప్రశ్నించారు. తక్షణమే భగీరథున అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు

## గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహింపు

- విద్యా వారోత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వైభవోపేతంగా వేడుకలు

**(శరత్ రావు, ప్రజాతీర్పు కరీంనగర్ బ్యూరో) 15 మే**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకోడే, కరీంనగర్ మేయర్ కోలగని శ్రీనివాస్, ఆర్డీఓ మహేశ్వర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజతో పాటు కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ సత్తు మల్లేష్ పాల్గొన్నారు. కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభమైంది. అనంతరం గ్రంథాలయంలోని పూర్వ పాఠకులను ఘనంగా సన్మానించారు. అలాగే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పుస్తకాల ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ, "గ్రంథాలయాలు కేవలం పుస్తకాలను నిల్వ చేసే కేంద్రాలు మాత్రమే కాకుండా సమాజానికి జ్ఞానాన్ని అందించే జ్ఞానాలయాలు. నేటి యువత మొబైల్ ఫోన్లకే పరిమితం కాకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకోవాలి. ప్రతి విద్యార్థి రోజుకు కొంత సమయం గ్రంథాలయాల్లో గడిపితే వారి ఆలోచనా విధానం, వ్యక్తిత్వ వికాసం మరింత మెరుగుపడుతుంది" అని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల్లో గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమని ఆయన నొక్కిచెప్పారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా గ్రంథాలయాలను సమర్థవంతంగా వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు పుస్తక పఠన సంస్కృతిని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు, ప్రజాప్రతినిధులు మరియు విద్యావేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 15.**



రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు భద్రంగా కొనసాగేందుకు, పశువుల అక్రమ రవాణా మరియు గోవధ నివారణ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో శుక్రవారం నాడు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన రాయపట్నం, రాజారాం పల్లె, చిల్వకోడూర్ చెక్‌పోస్టును జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా పశువులను తరలిస్తున్న వాహనాల పత్రాలను పూర్తిగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి వాహనానికి సంబంధించిన వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని ,అనుమానాస్పదంగా సంచరించే వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా గోవులను రవాణా చేస్తున్నారనే పేరుతో కొందరు వ్యక్తులు లేదా సంఘాలు బృందాలుగా ఏర్పడి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం, అల్లర్లు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా పోలీసు శాఖదేనని, ఎవరూ స్వచ్ఛందంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించబోమని, ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు. ఎస్పీ వెంట డిఎస్పీ పురుషోత్తం రెడ్డి, ధర్మపురి సి.ఐ రామ్ నరసింహ రెడ్డి, ఎస్. ఐ లు మహేష్, ఉదయ్ కుమార్, కృష్ణ సాగర్, మరియు సిబ్బంది ఉన్నారు.

# మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ వద్దు

## ప్రజాభిప్రాయ సేకరణలో 95% వ్యతిరేకత!

**(పగడాల రామారావు ప్రజా తీర్పు ప్రతినిధి గార్ల మండలం) మే 15**

గార్ల. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న 'మున్నేరు - పాలేరు లింక్ కెనాల్' ప్రాజెక్టుపై స్థానిక ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. జి.ఓ నంబర్ 98 (తేదీ: 17.05.2025) ద్వారా ఈ ప్రాజెక్టును తెరపైకి తెచ్చిన ప్రభుత్వం, మున్నేరు వరద నీటిని పాలేరుకు తరలించాలని యోచిస్తోంది. అయితే, ఈ నిర్ణయం పట్ల స్థానిక రైతులు, మేధావులు మరియు ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు తీవ్ర విముఖత (వ్యతిరేకత) వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది విశ్వ జంపాల ఏప్రిల్ 14 నుండి మే 15 తేది వరకు నిర్వహించిన ఒక ఆన్‌లైన్ ప్రజాభిప్రాయ సేకరణ (ౕతీఖువూశీశ్రీశ్రీ ×త్‌వతీఅఫ్‌ఆశీఝశ్రీ ాబతీజవవ) ఫలితాలను శుక్రవారం గార్ల మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద అఖిలపక్ష నేతలతో కలిసి విశ్వ వెల్లడించారు

**సర్వే ఫలితాలు ఏం చెబుతున్నాయి?**

వివిధ వర్గాలకు చెందిన సామాన్య ప్రజలు, రైతులు, కూలీలు, యువత, మహిళలు, వర్తక వ్యాపారులు, విద్యావంతులు, మేధావులు పాల్గొన్న ఈ సర్వేలో షాకింగ్ నిజాలు వెల్లడైనాయి.

మొత్తం ఓట్లు: 651

రద్దు చేయాలి (అవును): 95.24% (620 ఓట్లు)

రద్దు చేయవద్దు (కాదు): 4.76% (31 ఓట్లు)

పాల్గొన్న దేశాలు: అత్యధికంగా భారతదేశం (98.92%) నుండి స్పందన రాగా, అమెరికా మరియు ఒమన్‌లోని ప్రవాస భారతీయులు కూడా తమ మద్దతు తెలిపారు. ఈ మొత్తం సర్వే లో గార్ల మండలం నుంచి సుమారు 80 శాతం మంది వివిధ వర్గాల ప్రజలు ఈ ఆన్ లైన్ ఓటింగ్ లో పాల్గొని మున్నేరు పాలేరు లింక్ కెనాల్ రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



**ప్రజల ప్రధాన అభ్యంతరాలు - వ్యాఖ్యల సారాంశం:**

ఈ సర్వేలో పాల్గొన్న వారు తమ ఆవేదనను కామెంట్ల రూపంలో వ్యక్తం చేశారు.

స్థానిక అవసరాలు విస్మరణ: గార్ల మండలంలోని చెరువులు ఎండిపోతున్నాయని, భూగర్భ జలాలు పడిపోతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. "ముందు మా చెరువులు నింపండి - తర్వాతే ఇతర ప్రాంతాలకు నీటిని తరలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అన్యాయానికి గురవుతున్న ఏజెన్సీ ప్రాంతాలు:

ఈ సర్వేలో పాల్గొన్న ఓటర్లు గార్ల మండలానికి జరుగుతున్న అన్యాయాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ లింక్ కెనాల్ ద్వారా ఏజెన్సీ ప్రాంతాన్ని ఎడారిగా మారుస్తున్నారని, ఇది 'పెసా' (గ్రాజుూా) చట్టం ఉల్లంఘనేనని ఆరోపిస్తున్నారు.

మున్నేరు రిజర్వాయర్ డిమాండ్:

లింక్ కెనాల్ కు బదులుగా మున్నేరుపై రిజర్వాయర్ నిర్మించి మున్నేరు పరివాహక ప్రాంతంలో 60 వేల ఎకరాలకు సాగునీరు, త్రాగు నీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

క్షేత్రస్థాయిలో పోరాటం:

ఈ ప్రాజెక్టు వల్ల గార్ల మండల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొంటూ, స్థానిక నాయకులు మరియు రైతులు ఆందోళన బాట పట్టారు. పంపిన చిత్రాల ప్రకారం, సర్వే ఫలితాల ప్రతులను చేబూని ప్రజలు తమ ఐక్యతను చాటుతున్నారు. "మున్నేరు జల దోపిడీని అరికట్టాలి" అనే నినాదంతో ప్రజా ఉద్యమం ఉధృతమవుతోంది. అభివృద్ధి పేరుతో స్థానిక హక్కులను కాలరాయడం సరికాదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం జి.ఓ 98ని రద్దు చేయాలని ఈ సర్వే ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. మున్నేరు పాలేరు లింకు కెనాల్ రద్దు చేయాలని ముక్తకంఠంతో నినదిస్తున్న స్థానిక ప్రజలు ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే పోరాటం తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు, మున్నేరు జలసాధన కమిటీ కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, వివిధ పార్టీల ప్రజాసంఘాల సీనియర్ నాయకులు పల్లెబోయిన లింగయ్య కట్టెబోయిన బిక్షమయ్య, లింగాల చెన్నయ్య, బానోత్ ఈర్యా నాయక్, అలువాల శ్రీనివాస్, దేశపాక మురళి, పి.శ్యాం తదితరులు పాల్గొన్నారు



# శ్రమశక్తి అవార్డు గ్రహీత ఆకునూరి బాల అంకుష్‌కు ఘన సన్మానం

**గోదావరిఖని, మే 15 (ప్రజా తీర్పు)**

ప్రతిష్టాత్మకమైన శ్రమశక్తి అవార్డు అందుకున్న సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో-కన్వీనర్ ఆకునూరి బాల అంకుష్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించారు.సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో బాల అంకుష్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు.దశాబ్దకాలంగా సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో సేవలందించడంతో పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘంలో కీలకపాత్ర పోషిస్తూ కార్మికులు, దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ఆయన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డును ప్రదానం చేసింది.శ్రమశక్తి అవార్డుకు బాల అంకుష్‌ను ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామికి బొంకూరి మధు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, బొంకూరి పవన్ కుమార్ సాయి పాల్గొన్నారు.

## బహదూర్ పల్లి లో చెరువులు కుంటలు కబ్జాలకు గురై కనుమరుగవుతుంటే అధికారులు పట్టించుకోరా

**కుత్బుల్లాపూర్ మే 15 (ప్రజా తీర్పు)**



నియోజకవర్గం బహదూర్ పల్లి డివిజన్ పరిధిలోని బొబ్బ ఖాన్ చెరువు, సందయ్య కుంట , ఫిర్జాది కుంట నేరెళ్ల కుంట, మల్లన్న కుంట క్రమముగా కబ్జాల గురై కనుమరుగవుతున్నాయని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోరా? చెరువులు కుంటలు కబ్జాకు గురి కావడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుంది.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తు తరాలకు చెరువులు కుంటలు నాలాలను కబ్జాలకు గురికాకుండా వాటి పరిరక్షణ కోసం హైడ్రా వంటి సంస్థను ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది .. గత ప్రభుత్వం( బి ఆర్ ఎస్ )పార్టీ స్థానిక నాయకుల కనుసన్నల్లోనే చెరువులు కుంటలు కబ్జాలకు గురవుతున్నాయి దీనికి తోడు అధికారులు మాత్రం" డోంట్ కేర్ అంటూ వ్యవహరిస్తున్నారు. చెరువులు కుంటలు కాపాడాల్సిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు మౌనం ఎందుకు వహిస్తున్నారు..? గత వర్షాకాలంలో అధికారుల నిర్లక్ష్యం వల్లనే చాలా కాలనీలు ముంపుకు గురయ్యాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులు కుంటల్లో నిర్మించినటువంటి అక్రమ నిర్మాణాలను తొలగించి వాటిని పునరుద్ధరించాలని కబ్జాల్లో ఉన్నటువంటి కుంటలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం అవగాహన సదస్సులు

**రామడుగు, మే 15 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, మార్కెటింగ్ మెలకువలపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఈ నెల 16వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎం. ప్రభావతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలు మండలంలోని గోపాల్‌రావుపేట రైతు వేదికలో మే 16న, రుద్రారం రైతు వేదికలో మే 19న, రామడుగు రైతు వేదికలో మే 21న, దేశ్‌రాజ్‌పల్లి రైతు వేదికలో మే 23న జరగనున్నాయని తెలిపారు. ఈ సదస్సుల్లో శాస్త్రవేత్తలు రైతులకు సస్యరక్షణ చర్యలు, చీడపీడల నివారణ, మార్కెటింగ్ విధానాలు, సేద్యంలో ఎదురయ్యే సమస్యలు, చిరుధాన్యాలు మరియు ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పించనున్నారని పేర్కొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై శాస్త్రవేత్తలు సూచించే ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలుసుకొని ఉపయోగించుకోవాలని కోరారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో ప్రజలపై భారాలు

### పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి : సీపీఐ

**(దుర్గం నగేష్ ప్రజాతీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 15:**



కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అడ్డగోలుగా పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం మోపుతోందని సీపీఐ నగర కార్యదర్శి కె. కనకరాజ్ ఆరోపించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో సామాన్య ప్రజలతో పాటు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంధన ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ ఆ ప్రయోజనాన్ని ప్రజలకు అందించకుండా కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇప్పటికే గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై పెట్రోల్, డీజిల్ ధరల రూపంలో మరో భారం మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ఇంధన ధరలను వెంటనే తగ్గించి పాత ధరలను పునరుద్ధరించాలని, పేద ప్రజలపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవాలి

### ప్రైవేటీకరణ విధానాలతో కార్మికులకు ముప్పు: జనార్ధన్ రెడ్డి

**గోదావరిఖని, మే 15 (ప్రజా తీర్పు)**



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైవేటీకరణ విధానాల వల్ల ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రమాదంలో పడుతున్నాయని, వాటి పరిరక్షణకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర ప్రభుత్వ రంగ సమన్వయ కమిటీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. సీఐటీయూ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలోని శ్రామిక భవన్‌లో ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణపై జిల్లా సదస్సు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ రావు, బీడీఎల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సత్తయ్య, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. రాజారెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ. ముత్యం రావు తదితరులు పాల్గొన్నారు. సదస్సులో మాట్లాడిన వక్తలు 1991లో ప్రారంభమైన నూతన ఆర్థిక విధానాలతో దేశంలో ప్రైవేటీకరణ వేగం పెరిగిందని పేర్కొన్నారు. అప్పటి నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు, దేశవ్యాప్త సమ్మెలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వాల విధానాల్లో మార్పు రాలేదని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే సింగరేణి, ఎన్‌టీపీసీ, బీడీఎల్, విద్యుత్, ఆర్‌ఎఫ్‌సీఎల్ వంటి సంస్థల్లో శాశ్వత ఉద్యోగాల సంఖ్య తగ్గిపోగా, కాంట్రాక్టు కార్మికుల సంఖ్య పెరుగుతోందన్నారు. నాలుగు లేబర్ కోడ్ల ద్వారా కార్మిక హక్కులను బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని, ప్రభుత్వ రంగ సంస్థలు కొనసాగితేనే కార్మికుల భవిష్యత్ భద్రంగా ఉంటుందని తెలిపారు. ఈ నెల 17న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎం. రామాచారి, ఉపాధ్యక్షులు ఎన్. భిక్షపతి, డి. కొమురయ్య, నాయకులు లక్ష్మారెడ్డి, శివరాం రెడ్డి, యాకుబ్, మల్లేష్, నరహరిరావు, భూమయ్య, రాజమౌళి, వేణుగోపాల్ రెడ్డి, శ్రీహరి, రాఘవరెడ్డి, ఎద్దు కుమార్, ఓదెలు, సమ్మయ్య, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## పోక్సో నిందితుడు బండి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

- బండి సంజయ్ ను కేంద్ర మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి...
- గార్ల మండల కేంద్రంలో ప్రదర్శన రాస్తారోకో

**(పగడాల రామారావు ప్రజాతీర్పు ప్రతినిధి గార్ల మండలం) మే 15**

గార్ల. మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథ్ పై కేసు నమోదై వారం రోజులు నడుస్తున్నా ఇంతవరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని, తక్షణమే ఫోక్సో నిందితుడైన బండి భగీరథ్ ను అరెస్టు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికమండల కేంద్రంలో పిఓడబ్ల్యు, పివైఎల్, పిడియస్ ఐఎఫ్టియు ,ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన రాస్తారోకో స్థానికమండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి వై ఎన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జి. సక్రు, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి పూకే పద్మ , పిడిఎస్యు జిల్లా

అధ్యక్షులు ఎం మహేష్ కుమార్, ప్రసంగిస్తూ మైనర్ బాలికను ప్రలోభ పెట్టి అఘాయిత్యానికి పాల్పడిన బండి సాయి భగీరథ్ ని ఇంతవరకు అరెస్టు చేయలేదని, ఇదే నేరానికి సామాన్యులు వడిగడితే ఆఘ మేఘాల మీద అరెస్టు చేయడం లేదా ఎన్కౌంటర్ చేయడం లాంటి చర్యలకు పాల్పడే పోలీసు యంత్రాంగం కేంద్రమంత్రి తనయుడి విషయంలో ఎందుకు ఉదాసీనంగా ఉంటుందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన అత్యాచార నేరస్తున్ని రక్షించడానికి రాక్షస ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అందులో భాగంగానే నిరసన వ్యక్తం చేసిన వారిని అరెస్టు చేసి నిర్బంధిస్తున్నారని వారు విమర్శించారు. కేసును మాఫీ చేయడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ బాధితులను పిలిపించుకొని బెదిరించాడని, తన కుమారుడి రక్షణ కోసం నేరాన్ని మాఫీ చేయడానికి కేంద్ర మంత్రి హోదాలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన బండి సంజయ్ ని కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానులేనని అధికారంలో ఉన్నటువంటి వారి యెడల పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదని వారన్నారు. బండి భగీరథ్ ని అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనకు పూనుకోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.

## రాష్ట్ర రహదారి-7 పై రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలి

- ఫోర్ లైన్ రహదారిగా విస్తరించాలి
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు యాదవ్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి), మే 15 :**



రాష్ట్ర రహదారి -7 రోడ్డుపై రాయపట్నం నుండి కరీంనగర్ వరకు ఇటీవలి కాలంలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం పట్ల బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు యాదవ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రహదారి యమపురికి దారిగా మారిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమని ఆరోపించారు.మొన్నటికి మొన్న అంబారిపేట బస్టాండ్ వద్ద, నిన్న రాయపట్నం వద్ద జరిగిన ఘోర ప్రమాదాలే రోడ్డు పరిస్థితికి నిదర్శనమన్నారు. గుంతల మయమైన రోడ్డుపై ప్రయాణిస్తున్న ఎంతోమంది పేదలు ప్రాణాలు కోల్పోతుంటే, కొందరు శాశ్వత వికలాంగులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రహదారిపై పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ఈ రహదారికి తక్షణమే ఫోర్-లేన్ మంజూరు చేసి, ప్రమాదాల నివారణకు రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అంబారిపేట, రాయపట్నం ప్రమాద బాధితులను ప్రభుత్వం శాశ్వత ప్రాతిపాదికన ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రోడ్డు ప్రమాద బాధితుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రాంబాబు యాదవ్ హెచ్చరించారు.




## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

### పోక్సో నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్

**గోదావరిఖని, మే 15 (ప్రజా తీర్పు)**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథపై నమోదైన పోక్సో కేసులో తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎన్‌టీపీసీ సెంటర్‌లో పార్టీ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ, మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణలతో బండి సాయి భగీరథపై ఈ నెల 8న హైదరాబాద్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైందన్నారు. కేసు నమోదై పలురోజులు గడిచినా ఇప్పటివరకు నిందితుడిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు.పోక్సో కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని తక్షణమే నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేయాల్సిన నిబంధనలు ఉన్నప్పటికీ పోలీసులు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు.గతంలో కూడా బండి సాయి భగీరథపై ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, దాడుల ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు.ఈ కేసు నుంచి బయటపడేందుకు బాధితురాలిపైనే కౌంటర్ కేసులు నమోదు చేయించడం దుర్మార్గమని ఆరోపించారు. రాజకీయ, ఆర్థిక ప్రభావాన్ని ఉపయోగించి కేసును మాఫీ చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.బాధిత మైనర్ బాలికకు భద్రత కల్పించి కేసును నిష్పక్షపాతంగా విచారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అలాగే బండి సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, టీయూసీఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్, పార్టీ నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్, కలవల రాయమల్లు, పుల్లూరి నాగభూషణం, చిలక రాజు, రాజయ్య, క్రాంతి, స్వరూప పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డికి 'శ్రమ శక్తి' అవార్డు

- ఘనంగా సన్మానించిన టీపీసీసీ నాయకుడు పెర్క శ్యామ్

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాపు రిపోర్టర్), మే 15:**



సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డికి ప్రతిష్టాత్మక 'శ్రమ శక్తి' అవార్డు లభించడంపై కార్మిక వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా టీపీసీసీ నాయకుడు పెర్క శ్యామ్ గురువారం ఇంటక్ భవన్‌లో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ, సింగరేణి కార్మికుడిగా, కార్మిక నాయకుడిగా కోట రవీందర్ రెడ్డి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన వృత్తిపట్ల చూపుతున్న నిబద్ధత, సేవా భావానికి గుర్తింపుగానే 'శ్రమ శక్తి' అవార్డు లభించిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించి కార్మిక లోకానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి గాండ్ల మోహన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ గంట రమణరెడ్డి, ఇంటక్ సీనియర్ నాయకుడు బత్తుల శంకర్, ఉపసర్పంచ్ అసం సతీష్ తదితరులు పాల్గొని కోట రవీందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాల్లో ఎంపీడీవో పర్యటన

**ఖానాపూర్ మే 15 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా లోని ఖానాపూర్ మండలంలోని రాజుర, చందు నాయక్ తండా, సింగపూర్ గ్రామాల్లో ఎంపీడీవో రాధా రాథోడ్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, నర్సరీల నిర్వహణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, జనాభా గణన కార్యక్రమాల అమలు తీరును ఆమె పరిశీలించి అధికారులకు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ఆయా గ్రామాల సర్పంచులు చేగంటి మల్లేష్ యాదవ్, హేమ్లా నాయక్, లతా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం నిల్వ ప్రక్రియ సక్రమంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 15**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాలని, ధాన్యం దెబ్బతినకుండా నిల్వ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం గోదామును దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని, సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. అనంతరం జన్నారం మండలం మొర్రిగూడ, జన్నారంలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం గోదామును మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి సందర్శించి గోదాము నిర్వాహకులు, అధికారులకు పలు సూచనలు చేశారు. జన్నారం మండలం పొనకల్ గ్రామంలో గల సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రస్తుతం వేసవి సెలవులు అయినందున వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పనులు పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తదనంతరం లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో గల ధాన్యం గోదామును లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే గోదాములకు చేర్చాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 15(ప్రజాతీర్పు ):**

రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే గోదాములకు తరలించి భద్రపరచాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు శుక్రవారం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సారంగాపూర్ మండలంలోని చించోలి (బి) గ్రామంలో గల గోదామును పరిశీలించారు. ధాన్యం అన్లోడ్ అవుతున్న తీరును చూశారు. అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇప్పటివరకు గోదాములో నిల్వచేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తగినంత మంది హమాలీలతో అన్లోడింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి, లారీలను వేగవంతంగా ఖాళీ చేయాలన్నారు. అన్లోడింగ్ పూర్తయిన వెంటనే లారీలు తిరిగి కొనుగోలు కేంద్రాలకు తిరిగి పంపాలని తెలిపారు. ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యం నిల్వ ఉండరాదని అన్నారు. ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. ఈ గోదాము పరిశీలన ప్రక్రియలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్ తహసిల్దార్ విజయ కాంతారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అప్రమత్తతతో విపత్కర సమయాల్లో నష్ట నివారణ

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 15(ప్రజాతీర్పు ):**



ముందస్తు అప్రమత్తత ద్వారానే విపత్కర సమయాల్లో నష్టపోకుండా ఉండగలుగుతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. భవిష్యత్తులో వచ్చే విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధతపై నిర్వహించనున్న మార్క్ ఎక్సర్సైజ్ వివరాలను హైదరాబాద్ నుండి కేంద్ర పర్యావరణ విపత్తు సంస్థ మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ డైరెక్టర్ నుండి మేజర్ జనరల్ సుధీర్ బేహేల్, ప్రిన్సిపల్ సెక్రటరీ రెవెన్యూ హరిచందన దాసరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 18వ తేదీన, వై ఎస్ ఆర్ కాలనీలో విపత్కర పరిస్థితులు ఎదుర్కొనేలా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు అంతా భాగస్వామ్యం అవ్వాలని అన్నారు. ఇటువంటి ముందస్తు సన్నద్ధత ద్వారా ప్రజల్లో విపత్కర పరిస్థితుల సమయాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై అవగాహన ఏర్పడుతుందని అన్నారు. ముందస్తు చర్యల వల్ల ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా కాపాడుకోగలుగుతామని తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్, సిపిఓ జీవరత్నం, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికే ఇలా... సామాన్యుల పరిస్థితి ఎలా

- ప్రాణాలు కాపాడాల్సిన ఆస్పత్రులే ప్రమాదకేంద్రాలా..?
- కరీంనగర్ లిఫ్ట్ ఘటనతో బట్టబయలైన ప్రైవేట్ హాస్పిటల్ మాఫియా

**కరీంనగర్, మే 15 (ప్రజాతీర్పు ప్రత్యేక ప్రతినిధి)**




కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఇటీవల జరిగిన లిఫ్ట్ ప్రమాద ఘటన రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ఆస్పత్రుల భద్రతా ప్రమాణాలపై తీవ్ర చర్చకు దారితీసింది. చికిత్స పొందుతున్న రైతును పరామర్శించేందుకు వెళ్లిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లిఫ్ట్‌లో చిక్కుకోవడం, ఒక్కసారిగా లిఫ్ట్ కిందకు జారిపడటంతో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. ఈ ఘటనతో ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, అధికారుల పర్యవేక్షణ, అనుమతుల వ్యవస్థపై అనేక ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఘటన అనంతరం జిల్లా యంత్రాంగం అప్రమత్తమై సంబంధిత ఆస్పత్రికి ది క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్, 2010 లోని సెక్షన్ 12 ప్రకారం షోకాజ్ నోటీసు జారీ చేసింది. పోలీస్, ఫైర్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యశాఖ అధికారులు ఆస్పత్రిలో తనిఖీలు నిర్వహించి లిఫ్ట్ నిర్వహణ, ఫైర్ సేఫ్టీ, అత్యవసర మార్గాలు, రికార్డుల నిర్వహణ, ఆక్సిజన్ సరఫరా వ్యవస్థలు వంటి అంశాలను పరిశీలించారు. ఈ ఘటనతో ఒక్క కరీంనగర్ మాత్రమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్న ప్రైవేట్ ఆస్పత్రుల అసలు పరిస్థితి ఏమిటన్న ప్రశ్న ఇప్పుడు బలంగా వినిపిస్తోంది. సాధారణ ప్రజలు ప్రమాదాలకు గురైతే పట్టించుకోని వ్యవస్థ, ఒక మంత్రి లిఫ్ట్‌లో చిక్కుకోవడంతో ఒక్కసారిగా కదిలిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంవత్సరాలుగా ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా, అనుమతులు లేకుండా భవనాలు పెరుగుతున్నా, ఫైర్ సేఫ్టీ లోపాలు ఉన్నా, అత్యవసర ఎగ్జిట్ మార్గాలు లేకున్నా పెద్దగా తనిఖీలు జరగలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం అనేక ప్రైవేట్ ఆస్పత్రులు రెసిడెన్షియల్ ప్రాంతాల్లోనే ఇరుకైన భవనాల్లో నడుస్తున్నాయి. అంబులెన్స్ తిరగడానికి కూడా స్థలం లేని ఆస్పత్రులు ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో రోగులను బయటకు తరలించే మార్గాలు లేని భవనాలు కూడా కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. చాలా ఆస్పత్రులకు సరైన మున్సిపల్ అనుమతులు లేవని, సెట్‌బ్యాక్‌లు పాటించలేదని, పార్కింగ్ సౌకర్యం లేకుండా రోడ్లపైనే వాహనాలు నిలిపే పరిస్థితి నెలకొన్నదని స్థానికులు చెబుతున్నారు. కొన్ని చోట్ల నివాస భవనాలకు అనుమతులు తీసుకుని, తర్వాత అదనపు అంతస్తులు నిర్మించి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులుగా మార్చేసిన ఉదాహరణలు ఉన్నాయని సమాచారం. ప్రైవేట్ ఆస్పత్రులకు వర్తించే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్, 2010 ప్రకారం ప్రతి ఆస్పత్రి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పొందాలి. ఈ చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం ఆస్పత్రి కనీస ప్రమాణాలు పాటిస్తున్నదా, రోగుల భద్రతకు అవసరమైన సదుపాయాలు ఉన్నాయా, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే వ్యవస్థ ఉందా అనే అంశాలను పరిశీలించే అధికారాన్ని ప్రభుత్వానికి కల్పించింది. సెక్షన్ 12 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన ఆస్పత్రులపై షోకాజ్ నోటీసులు జారీ చేయడం, రిజిస్ట్రేషన్ రద్దు చేయడం, సేవలు నిలిపివేయడం, జరిమానాలు విధించడం వంటి చర్యలు తీసుకునే అధికారం ఉంది. అలాగే తెలంగాణ ఫైర్ సర్వీస్ యాక్ట్ ప్రకారం మల్టీస్టోర్ భవనాలకు తప్పనిసరిగా ఫైర్ ఎన్ ఓ సి ఉండాలి. ఫైర్ అలారంలు, స్ప్రింక్లర్ సిస్టమ్, అత్యవసర ఎగ్జిట్ మార్గాలు, ఫైర్ డ్రిల్స్ వంటి భద్రతా ప్రమాణాలు పాటించాలి. కానీ జిల్లాల్లోని అనేక ఆస్పత్రుల్లో గడువు ముగిసిన ఫైర్ ఎన్ ఓ సి లతోనే సేవలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల ఫైర్ పరికరాలు పనిచేయకపోవడం, అత్యవసర ఎగ్జిట్ మార్గాలు మూసివేయడం, ఫైర్ డ్రిల్ రికార్డులు లేకపోవడం వంటి లోపాలు ఉన్నాయని సమాచారం. మరోవైపు తెలంగాణ మున్సిపల్ బిల్డింగ్ రూల్స్ ప్రకారం ఆస్పత్రులకు సెట్‌బ్యాక్, పార్కింగ్, అంబులెన్స్ యాక్సెస్, కమర్షియల్ వినియోగానికి ప్రత్యేక అనుమతులు తప్పనిసరి. అయినప్పటికీ అనేక ప్రాంతాల్లో నివాస భవనాలను ఆస్పత్రులుగా మార్చి నడుపుతున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారం వైద్య వ్యర్థాలను ప్రత్యేకంగా నిర్వహించాల్సి ఉన్నా, కొన్ని ఆస్పత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ చెత్తతో కలిపి పారేస్తున్న ఘటనలు గతంలో బయటపడ్డాయి. కార్పొరేట్ ఆస్పత్రుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు కనీస భద్రతా ప్రమాణాలు అమలు చేయడంలో విఫలమవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాత లిఫ్ట్‌లు, నకిలీ మెయింటెనెన్స్ రికార్డులు, పనిచేయని ఫైర్ అలారంలు, నిర్వహణ లేని అత్యవసర పరికరాలు, అనుభవం లేని సిబ్బందితో వైద్య సేవలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా కూడా లిఫ్ట్ ప్రమాదాలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు చికిత్స కేంద్రాల కంటే వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల నుంచి ఆర్ఎంపి, పిఎంపిల ద్వారా రోగులను రిఫర్ చేయించడం, అవసరం లేని టెస్టులు, ఐసీయూ భయాలు చూపించి భారీ బిల్లులు వేయడం, రెఫరల్ కమిషన్లు, అనుమతుల పేరుతో రాజకీయ, అధికార సంబంధాలు వంటి అంశాలు చాలాకాలంగా చర్చనీయాంశాలే. ఇప్పుడు వీటికి భద్రతా నిర్లక్ష్యం కూడా జత కావడంతో ప్రజల్లో అసహనం పెరుగుతోంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా ఘటన అనంతరం స్పందిస్తూ భారీ మొత్తాలు వసూలు చేస్తున్న ఆస్పత్రులు కనీస భద్రతా సదుపాయాలు కల్పించకపోవడం దారుణం అని వ్యాఖ్యానించారు. ఘటన అనంతరం జిల్లా కలెక్టర్ పోలీస్, ఫైర్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యశాఖలతో సంయుక్త కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసి లిఫ్ట్ భద్రత, ఫైర్ సేఫ్టీ, మున్సిపల్ అనుమతులు, పార్కింగ్ సౌకర్యాలు, ఐసీయూ ప్రమాణాలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఆక్సిజన్ మరియు విద్యుత్ వ్యవస్థలపై ప్రత్యేకంగా పరిశీలించనుంది. ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి భద్రతా ప్రమాణాలపై చర్చించనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ప్రజలు ఇప్పుడు ఒకే మాట చెబుతున్నారు తనిఖీలు కేవలం ఫోటోలకు పరిమితం కాకూడదు. నిబంధనలు ఉల్లంఘించే ఆస్పత్రులపై లైసెన్స్ రద్దు వరకు వెళ్లాలి. ప్రజల ప్రాణాల విషయంలో రాజీ ఉండకూడదు. కరీంనగర్‌లో జరిగిన ఈ ఘటన ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా మారింది. ప్రాణాలు కాపాడాల్సిన ఆస్పత్రులే ప్రమాదకేంద్రాలుగా మారితే ప్రజల భద్రతకు బాధ్యత ఎవరిది..? అన్న ప్రశ్న ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మార్మోగుతోంది.

# మాసాయిపేట్ లో ఇద్దరు బాలుల ప్రాణాలు బలిగొన్న ఈత సరదా

## మృత్యువులో వీడని స్నేహబంధం

## సరదా కోసం వెళ్లి మృతి ఒడిలోకి.

**( వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) మే 15**



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మాసాయిపేట మండల కేంద్రానికి ఇద్దరూ స్నేహితులు సరదాగా ఈత కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయారు. మాసాయిపేట్ చెందిన నాగోల్ల భాను తండ్రి స్వామి, వయస్సు 16 సం.లు,వృత్తి. విద్యార్థి మరియు జాల నందకిషోర్ తండ్రి రాజు వయసు 17 సం.లు వృత్తి, విద్యార్థి, ఈరోజు ఉదయము 9 గంటల సమయంలో రామం తాపూర్ గ్రామ శివారులోని క్వారీలో గల నీటిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయినారు ఇట్టి విషయములో నాగోల్లా స్వామి తండ్రి బాలయ్య వయసు 54 సం. లు ల గారు పిర్యాదు చెయగా జి చైతన్య కుమార్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ గారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడమైనది.



# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ల సందర్శన

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మే 15:**

ఐకెపి సెంటర్లను పరిశీలించిన పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతును రాజు చేద్దాం అని మాటల్లో చెప్పడమే తప్ప రైతుల కష్టాలను పట్టించుకున్న పాపాన పోవడం లేదని మండిపడ్డారు మొన్నటి వరకు కూడా రైస్ మిల్లుల సందర్శన అని లారీలు రెడీ పెట్టినమని పేపర్ ప్రకటనలు ప్రెస్ ప్రకటనలు ఇచ్చిన అధికారులు స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ వైపు గత 15 రోజుల నుంచి ఇక్కడ రైతులు వడ్లు ఆరబోసుకుంటూ ఎదురుచూస్తున్నది కనిపించట్లేదని అన్నారు వెంటనే ఇక్కడ ఉన్న వడ్లకు సరిపడా లారీలను కూలీలను ఏర్పాటు చేసి లోడింగ్ చేపియాలని అన్నారు అలాగే ఒక్కొక్క రైస్ మిల్ వద్ద అన్ లోడింగ్ లో ఉన్న లారీలను అన్లోడ్ చేపించి రైతులకు మేలు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు నాయకులు రేగుల శ్రీకాంత్ రేగుల మల్లికార్జున్ కట్కం శ్రీనివాస్ మాటాడుతూ ప్రభుత్వం వెంటనే లారీలను ఏర్పాటు చేసి కొనుకోలు చేయాలని ఫోటోలకు పోజులు ఇస్తూ జిల్లా వ్యాప్తంగా 234 ఐకెపి సెంటర్లు ప్రారంభించిన ఫోజులకు మాత్రమే అన్నట్లు ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ నాయకుల గుడిసె మనోజ్ పిన్నింటి హనుమన్లు ఆకుల దాము అన్నం నరసయ్య రేనీ కింద అశోక్ వాసం మల్లేశం బుర్ర మనీష్ తదితరుల పాల్గొన్నారు.

# పెన్షన్ లైవ్ అతెంటికేషన్

**జమ్మికుంట మే 15 ప్రజాతీర్పు**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న పెన్షన్ అతేంటికేషన్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినట్లు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తారీకు నుంచి వచ్చే నెల 15వ తారీకు వరకు 30 రోజుల గడువులో లబ్ధిదారులు అయినటువంటి వృద్యాప పింఛను, వికలాంగుల పెన్షన్, వితంతు పెన్షన్, చేనేత పెన్షన్, కల్లుగీత కార్మికుల పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్ ,ఇతరత్ర పెన్షన్లకు సంబంధించినటువంటి లబ్ధిదారులు తమ యొక్క ఆధార్ కార్డును తీసుకొని మీ వార్డ్ ఆఫీసర్లను కలిసినట్లైతే వారు తమ మొబైల్ లో లైవ్ అతేంటికేషన్ వాళ్ల ఫేస్ అతేంటికేషన్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని మీ వార్డులలో అందుబాటులో ఉన్నటువంటి వార్డ్ ఆఫీసర్స్ మీకు నమోదు చేస్తారన్నారు. అందరికీ ఆ వార్డ్ యొక్క ఒక స్థలంలో మీరందరూ వచ్చి సర్వేను చేయించుకోవాలని ఆయన అన్నారు. రాబోయే రోజులలో ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ లు సక్రమంగా అందించడానికి వీలు కలుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పెన్షన్ దారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు.



# మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయించిన దళిత బంధు బాధితులు

## స్పందించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

**జమ్మికుంట మే 15 (ప్రజాతీర్పు)**

జమ్మికుంట పట్టణ పరిధిలోని కొత్త మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించిన దళిత బంధు బదులు స్పందించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం తెలిసే దళిత బంధు పథకం కొంత మంది పూర్తి దళిత బంధు అందిందని కొందరికి 2వ విడత అందాలని సంబంధిత అధికారులతో దళిత బంధు అందరికీ అందేలా చూస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కాన్సిలర్స్ చింతల శ్రీనివాస్,చంద రాజు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

# బండి సంజయ్ ని మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి !

- బండి భగీరథ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి
- సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి
- సిపిఐఎం ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) మే 15**



మైనర్ బాలికపై జరిగిన హత్యాచారం కేసు నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుండి బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలి. మైనర్ బాలికపై అత్యాచారం చేసి స్వేచ్ఛగా తిరుగుతున్న బండి భగీరథుని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. బండి భగీరథ విషయంలో తెలంగాణ పోలీస్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సిపిఐ ఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ప్లే కార్డులతో నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో గడ్డం స్వామి మాట్లాడారు. కేంద్ర హోం సహాయ మంత్రి కుమారుడు తన కుమార్తెను సంవత్సరకాలంగా అత్యాచారం చేస్తున్నాడని ఓ తల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన నేటి వరకు పోలీసులు సరైన స్థాయిలో స్పందించడం లేదని అన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయటం తీవ్రమైన నేరమైనప్పటికీ బండి సంజయ్ కుమారుడికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి ఆడపిల్లలపై చిన్నారులపై దేశవ్యాప్తంగా ప్రతిరోజు ఎక్కడో ఒక చోట అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు స్వయానా కేంద్ర సహాయ హోం మంత్రి కొడుకే మైనర్ బాలికపై అత్యాచారం చేశారని అన్నారు. ఈ కేసును పక్కదోవ పట్టించేందుకు బండి సంజయ్ తనకున్న పలుకుబడిని ఉపయోగిస్తున్నారని అన్నారు. ఇప్పటికే మీడియాను వ్యవస్థలను మేనేజ్ చేసిన బండి సంజయ్ న్యాయమూర్తులను సైతం కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. మైనర్ బాలికప్ అత్యాచార ఘటన నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే సంజయ్ ఆ పదవిలో ఉంటే అది సాధ్యం కాదని గడ్డం స్వామి స్పష్టం చేశారు. మోడీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్ని వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని బండి సంజయ్ పాత్రపై కూడా విచారణ జరిపేలా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు బిజెపితో ఉన్న చీకటి ఒప్పందం ఈ కేసుతో మరోసారి బట్టబయలైందని గడ్డం స్వామి అన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన తెలంగాణ మహిళా మంత్రులు స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. బండి సంజయ్ కి ఒక న్యాయం సామాన్యుడికి ఒక న్యాయం తెలంగాణలో సాగుతుందని గడ్డం స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ బాలిక అత్యాచార ఘటనపై సిపిఐ ఎం తోపాటు అనుబంధ ప్రజా సంఘాలు ఇప్పటికే దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాయని వెంటనే బండి భగీరథుని అరెస్టు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి నకిరేకంటి నాగరాజు ధనకొండ రాఘవయ్య కుంజా శ్రీనివాస్ అజయ్ కుమార్ ఫిరోజ్ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ డివైఎఫ్ఐ కార్యదర్శి సతీష్ బాబు ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రవీందర్ సీనియర్ నాయకులు జె ఎల్ పి దాస్ కొర్సా రవి తదితరులు పాల్గొన్నారు

## మోడీది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు.. రెండు నాలుకల సర్కార్

**పీర్జాదిగూడ, మే 15:( ప్రజాతీర్పు )**



మోడీ సారధ్యంలో ఉన్నది డబుల్ ఇంజన్సర్కార్ కాదు, రెండు నాలుకల సర్కార్. ఎన్నికలకు ముందు ఒకలా, ఎన్నికలు ముగిసిన తర్వాత మరోలా వ్యవహరిస్తారు. నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తవగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మరోమారు మోసం చేసింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచి అతని అవకాశ వాద రాజకీయాలను మరోసారి బహిర్గతం చేశారు. పెట్రోల్, డీజిల్ ఆరు నెలల స్టాక్ ఉందని గొప్పలకు పోయి ఇప్పుడు మళ్లీ యుద్ధమే కారణమని చెప్పడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపీలుగా గెలిచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి ,బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు ప్రకటించారు. ఇప్పుడు ఎలా పెంచారో, ఎందుకు పెంచారో ప్రజలకు సమాధానం చెప్పాలి. అలాగే పెట్రోల్ డీజిల్ ట్యాక్స్ లను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే ప్రజలపై భారం పడదని గత అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి, సీతక్క ప్రగల్భాలు పలికారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై భారం పడకుండా ట్యాక్స్ లను భరించి పెరిగిన ధరలను ప్రభుత్వమే భరించాలి. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ పర్యటన లో పెట్రోల్ ,డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలని మోదీ చెప్పినప్పుడే ప్రజలకు అనుమానం వచ్చింది. అధికారంలో ఉండి అడ్డగోలుగా ధరలు పెంచుతూ దేశ ప్రజల నడ్డి విరుస్తున్న ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు పై ప్రజలు మండిపడుతున్నారు. సమీప భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని విశ్వసిస్తున్నాను.

## కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

### ఓరియంట్ సిమెంట్ దేవపూర్ లోడింగ్ కార్మికుల డిమాండ్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 15**



మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ఒరియెంట్ సిమెంట్ / అదాని సిమెంట్ దేవాపూర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న లోడింగ్ కార్మికుల ఉద్యోగ భద్రత మరియు శాశ్వత ఉద్యోగ హక్కుల పరిరక్షణ కోసం, వారు చేస్తున్న పని నిరంతర (పేరేన్నింయల్) స్వభావం కలిగినదని గుర్తించి, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ, కొక్కిరాల సత్యపాల్ రావు నాయకత్వంలో పని చేస్తున్న ప్రస్తుత గుర్తింపు యూనియన్ ఒరియెంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (రిజి. నెం. జు 2131) ఆధ్వర్యంలో లోడింగ్ నాయకులు మరియు యూనియన్ నాయకులు యాజమాన్యానికి మరియు కార్మిక శాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా లోడింగ్ మరియు యూనియన్ నాయకులు మాట్లాడుతూ, లోడింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు అనేక సంవత్సరాలుగా సంస్థకు కీలకమైన మరియు నిరంతర సేవలను అందిస్తున్నప్పటికీ, ఇప్పటికీ కాంట్రాక్ట్ కార్మికులుగానే కొనసాగుతున్నారని తెలిపారు. ఇది కార్మిక చట్టాల ఆత్మకు విరుద్ధమని పేర్కొన్నారు. అందువల్ల,ఓ,ఎస్,హెచ్ డబ్ల్యు,సి, కోడ్ 2020 మరియు కాంట్రాక్టు లేబర్ (రెగ్యులేషన్ అండ్ అబోలిషన్) చాక్ట్, 1970 ప్రకారం ఈ పనిని పేరెన్నింయల్ వర్క్ గా గుర్తించి, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి, సంబంధిత కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ దేవాపూర్ యాజమాన్యానికి, అలాగే మంచిర్యాల అసిస్టెంట్ లేబర్ కమీషనర్ మరియు రామగుండం అసిస్టెంట్ లేబర్ కమీషనర్ కార్యాలయాలకు వినతిపత్రాలు అందజేశారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత మరియు సంక్షేమం కోసం యూనియన్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.



## రైతులు కలిసికట్టుగా ఉండి ఎత్తిపోతల పథకాలను కాపాడుకోండి

- సాగునీటి రంగం అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం సస్యశ్యామలం
- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 15**

రైతులంతా కలిసికట్టుగా ఉండి సాగునీటి రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్,అన్నారు. శుక్రవారం లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామంలో 37 లక్షల రూపాయల నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తు పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. లిఫ్ట్ఇరిగేషన్ లను రైతులందరూ కలిసికట్టుగా ఉండి అభివృద్ధి చేసుకోవాలన్నారు. లోకేశ్వరం, ముధోల్, బాసర మండలాల్లో లిఫ్ట్ ఇరిగేషన్లకు తన హాయంలో పెద్ద మొత్తంలో నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. లోకేశ్వరం మండలంలో హామ్ పథకంలో రోడ్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడం జరిగిందని, ఏడాది లోపు మండలంలో 60 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా 50 కోట్ల రూపాయల నిధులతో అర్లీ వంతెన నిర్మాణం చేపడతామన్నారు. అర్లి వంతెన విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందని. ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో అప్పట్లో పెద్ద మొత్తంలో నిధులు ఉన్న పాలకుల నిర్లక్ష్య మూలంగా రోడ్ల నిర్మాణం జరగలేదన్నారు. రోడ్ల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని,కాస్త ఓపిక పట్టాలని,రోడ్ల నిర్మాణనికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు అయ్యాయన్నారు. అదేవిధంగా 28 ప్యాకేజ్ పూర్తి చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నానని,నిధులు మంజూరు అయితే రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. దశల వా రీగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడమే తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## వనమా రాఘవేందర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధర్నా

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన.వనమా రాఘవేందర్...
- అధికారులతో రైస్ మిల్లర్లు దళారులు కుమ్మక్కు. వనమా రాఘవేందర్

**(భూక్య సందీప్ , ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ) మే 15,**

కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం పెనుగడప వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ కొత్తగూడెం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు. పెనుగడప వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అనంతరం రైతులతో మాట్లాడిన వనమా రాఘవేందర్ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం వరి ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడున్నటువంటి ప్రభుత్వ అధికారినితో మాట్లాడగా మాపై అధికారులతో మాట్లాడవలసిందిగా అధికారిని, కోరగా అందుబాటులో అధికారులు లేని పక్షంలో ఫోన్ కాల్ ద్వారా మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు సరిత గతిన చేయాలని కోరారు, అనంతరం కార్యక్రమాన్ని, ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులను చిన్న చూపు చూస్తుందని రైతుల పట్ల నిర్లక్ష్యం వాయిస్తుందని అదేవిధంగా రైతులకు యూరియా పంపిణీ విషయంలో ప్రభుత్వం ఫెయిల్ అయిపోయిందని కరెంటు 24 గంటలు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతూ ఇవ్వాలా వరి ధాన్యం కొనుగోలు విషయంలో కూడా అదే విధంగా ప్రవర్తిస్తూ కోతలు పెట్టి అప్పటికి దాన్యం కొనుగోలు చేస్తామని నెల రోజులుగా చెబుతూ ఇప్పటివరకు ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అకాల వర్షం పడితే రైతుల దుస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో 24 గంటలు కరెంటు ఇచ్చి టైం కు యూరియా అందించి కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటుచేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత కెసిఆర్ కెసిఆర్ ది అని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు,లేనియెడల రైతుల పక్షాన మా బి ఆర్ ఎస్ పార్టీ పోరాడుతుందని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, బి ఆర్ ఎస్ (38) వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్, హమీద్, నరేందర్, చింతలపూడి జగన్, పెద్దమల్ల నరేందర్, ఉర్దూగా మాజీ చైర్మన్ అన్వర్ పాషా, రుక్మందర్ బండారి, వేముల ప్రసాద్, అమ్ముల వేణు, మాజీ సర్పంచ్ మోతి, శివ, శ్రీకాంత్, బత్తుల శీను, కన్ని, హైమద్, బొందుగుల శ్రీధర్, సురేందర్, పావులూరు చంద్రయ్య, ముత్యాల ప్రవీణ్, పిల్లి కుమార్, బట్టు మంజుల, పాషా, కాజా, లచ్చిరాం, మనోజ్, వినోద్,భూపతి శ్రీను, సయ్యద్ జానీ, కాళీ, కాపు శ్రీకాంత్, ఇర్ఫాన్, యూనిరి రాజేష్,ముదిగుల శివ, నూతన్, జగడం కిరణ్, జూపెల్లి దుర్గాప్రసాద్, వాసు మల్ల గౌతం, ఎస్ కే అహ్మద్ ఎస్కే అహ్మద్, అప్సర్ జహ 1వ వార్డు మెంబర్, తగరం శీను, విడగొట్టి మహేష్, వినగంటి శ్రీను, బషీర్ భాష, యాకూబ్ గోరి, పావురాల పుల్లయ్య, కట్టా వెంకన్న, పోతురాజు సతీష్, కట్టా మహేష్, పోతురాజు శీను, కట్ట నాగమణి, పి రమణ, కట్టా ప్రవీణ్, కట్ట భార్గవ్, వడ్డే మనోజ్, యూసఫ్ ఖాన్, ఈ రాంబాబు, తగరం రాంబాబు, ఉరుపెట్టి పుల్లయ్య, మంగళగిరి రామకృష్ణ, పింగళి శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## విద్యానగర్ లో అగని బహుల అంతస్తుల అక్రమ నిర్మాణాలు

- నోటీసులు అందుకున్న ఆగని అక్రమ నిర్మాణాలు
- 2018 పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకునేది ఎవరు ?

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ) మే 15,**



చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచయతీ పరిధిలో అనేక బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. గతంలో అనేక అక్రమ నిర్మాణాలపై దినపత్రిక లో ఎన్నో కథనాలు ప్రచురించాయి . అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలంటూ పలు మార్లు విద్యానగర్ సెక్రటరీ నుండి నోటీసులు అందుకున్న అక్రమ నిర్మాణదారులు. నోటీసులు అందుకుంటాం కానీ అక్రమ నిర్మాణాలు ఆపమన్నట్టుగా నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి..అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారికి 2018 పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే బాగుంటుంది. నోటీసులు జారీ చేసే క్రమంలో 2018 పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం నిర్మాణాలు నిలుపుదల చేయకపోతే కఠిన చర్యలు అంటున్నారు తప్ప తీసుకోవడం లేదు. వారు ఎలాగూ చర్యలు తీసుకోలేరు మా పని మేము చేసుకుంటామంటూ అక్రమ నిర్మాణదారులు బరితెగించి నిర్మాణాలు చేస్తున్నారు 1/70 యాక్టులో నిర్మాణాలు చేపట్టవచ్చా చేపడితే గిరిజన చట్టాలు వారికి వర్తిస్తాయా లేక పంచాయతీ అధికారులు సిబ్బంది గిరిజన చట్టాలను తుంగలో తొక్కుత్నరీ అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారా? ఇవన్నీ తెలిసిన అధికారులు మౌనంగా ఉండడం వెనుక ఆంతర్యం ఏమిటా అని బహువటంగానే చర్చించుకుంటున్న ప్రజలు . ప్రజా ప్రతినిధులు ఉన్నా లేనట్టుగానే ఉన్నది. మరి వారైనా ఇటువంటి అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేస్తారా లేదా అన్నది చూడాల్సిందే ఏది ఏమైనా విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జి ప్లస్ త్రీ నిర్మాణాలు సైతం నిర్మిస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు.. ఇలా అక్రమ నిర్మాణాలు జి ప్లస్ త్రీ నిర్మాణాలు నిర్మిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా లేకుండా నిర్మాణాలు చేస్తుండడం నిర్మాణాలు పూర్తయిన తర్వాత పార్కింగ్ ప్లేస్ ఉండక రోడ్లు మీదనే వాహనాలు నిలపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది దీనితో అనేక ఆక్సిడెంట్లు జరుగుతున్నాయి ఎన్ని రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు చేసినప్పటికీ అనుమతులు లేని వ్యాపార సముదాయాల వద్ద పార్కింగ్ ప్లేస్ లేక రోడ్లమీదనే వాహనాలు నిలుపుదల చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. అనార్ధాలు జరగకుండా ఉండాలంటే ముందుగానే ఇటువంటి అనుమతులు లేని అక్రమ నిర్మాణాలకు అవకాశం ఇవ్వకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ఆకులు కాలాక చేతులు పట్టుకుంటే ఏం లాభం అన్నట్టుగా పార్కింగ్ స్థలాలు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తులు నిర్మించకుండా ముందస్తుగానే కఠిన చర్యలు అధికారులు తీసుకుంటే ఈటువంటి ప్రమాదాలను నివారించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కావున అధికారులు స్పందించి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను జి ప్లస్ త్రీ నిర్మాణాలను సైతం నిలుపుదల చేసి వారికి అండగా నిలిచే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు.

## కొనుగోలు, రవాణాలో ఎలాంటి సమస్య లేకుండా చూడాలి

- ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి: మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్

**(వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట) మే 15**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి కలెక్టర్ ప్రతి మాసింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని కొనుగోలు ప్రక్రియలో. జాప్యానికి తావు లేదన్నారు. కొనుగోలు రవాణాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. రవాణా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. సరిపడా లారీలు కొనుగోలు కేంద్రాలకు పంపాలని ఆదేశించారు. కచ్చితమైన రిజిస్టర్లు ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని శుభ్రపరచాలని తాలు, రాళ్లు ,మట్టి గుల్లలు లేని నాణ్యమైన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు రైతుల సహకరించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ పరికరాలు అందుబాటులో లేకపోతే మరొక చోట నుంచి తెప్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 80 లక్షలతో వైకుంఠ ధామానికి రక్షణ గోడ.. స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

- ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ రూపురేఖలు మారుస్తాం: పుల్కం రాజు
- పట్టణ ప్రగతిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి.

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మే 15**



:వేములవాడ పట్టణంలోని ఎల్లమ్మ దేవస్థానం ప్రాంతంలో గల స్వజాల బావి ప్రక్కన వైకుంఠ ధామానికి 80 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వైకుంఠ ధామం (స్మశాన వాటిక) కాంపౌండ్ వాల్ నిర్మాణ స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్థానిక కౌన్సిలర్ మరియు అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థల లభ్యతను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ప్రగతిలో ప్రజలు, మున్సిపల్ యంత్రాంగం భాగస్వాములు కావాలని, అభివృద్ధి పనులకు అందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. స్థల పరిశీలన అనంతరం పుల్కం రాజు మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా మాట్లాడారు. వేములవాడ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులతో పాటు స్థానిక పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రస్తుత పాలకమండలి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా మెరుగుపరచడం వంటి అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా నాలుగో వార్డులో సుమారు 80 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ పనులను ఎలాంటి అలసత్వం లేకుండా, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని, రాబోయే రోజుల్లో వేములవాడ రూపురేఖలు మారబోతున్నాయని చెప్పారు. ?ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, ఆయన నాయకత్వంలో పట్టణానికి మరిన్ని నిధులు తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పుల్కం రాజు తెలిపారు. వార్డుల వారీగా ప్రజల నుంచి వస్తున్న వినతులను పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని, ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పనులు జరగాలని సూచించారు. ప్రజలు కూడా తమ వార్డుల్లో జరుగుతున్న పనులను గమనిస్తూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని, పన్నులను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పుల్కం రాజు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్లు తోటరాజు, కొండ రాజశేఖర్, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న డీఎస్పీలకు ఘన సన్మానం

## సేవలను కొనియాడిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 15.**

శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసింగ్ కార్యక్రమాల అమలులో విశేష సేవలందించిన డీఎస్పీలు రఘు చందర్, శ్రీనివాస్ లు బదిలీపై వెళ్లనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బదిలీపై వెళ్లనున్న అధికారులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో అధికారులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. ముఖ్యంగా పండుగలు, ఎన్నికలు, ప్రత్యేక బందోబస్తు విధులు,నేర నియంత్రణ, యువతలో మత్తు పదార్థాల నిర్మూలన వంటి అంశాల్లో అధికారులు సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రతి అధికారి తన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ ప్రజల భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని, అదే పోలీసింగ్‌కు అసలైన గుర్తింపని ఎస్పీ తెలిపారు. విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం ఉంటే ప్రజల ఆదరణతో పాటు ఉన్నతాధికారుల ప్రశంసలు కూడా లభిస్తాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కొత్తగా బదిలీ అయిన ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన సేవా తత్వంతో పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని, తమ అనుభవంతో పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లనున్న డీఎస్పీలు కూడా జగిత్యాల జిల్లాలో పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పనిచేయడం గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. జిల్లాలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సహకారం ఎల్లప్పుడూ లభించిందని పేర్కొన్నారు. జిల్లాలో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ , డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, రఘు చందర్, శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

- రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో విస్తృత తనిఖీలు
- జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

**బీర్పూర్ మే15 (ప్రజా తీర్పు)**

రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు భద్రంగా కొనసాగేందుకు, పశువుల అక్రమ రవాణా మరియు గోవధ నివారణ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సరిహద్దులో బీర్పూర్ మండలం లో ఏర్పాటు చేసిన కమ్మునూర్ చెక్‌పోస్టును జిల్లా ఎస్పీ అశోక్.ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా పశువులను తరలిస్తున్న వాహనాల పత్రాలను పూర్తిగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి వాహనానికి సంబంధించిన వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని ,అనుమానాస్పదంగా సంచరించే వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా గోవులను రవాణా చేస్తున్నారనే పేరుతో కొందరు వ్యక్తులు లేదా సంఘాలు బృందాలుగా ఏర్పడి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం, అల్లర్లు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా పోలీసు శాఖదేనని, ఎవరూ స్వచ్ఛందంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించబోమని, ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు. ఎస్పీ వెంట డిఎస్పీ పురుషోత్తం రెడ్డి, , ఎస్పి. ఐ సబ్బని రాజు, మరియు సిబ్బంది ఉన్నారు.



# పిల్లల రక్షణ సమాజం యొక్క బాధ్యత

**( నారకట్ల మధు ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల) మే 15.**

స్త్రీ,మహిళా, శిశు, వృద్ధుల, దివ్యాంగుల, ట్రాన్స్ జెండర్స్ ల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో బాలల హక్కుల పరిరక్షణపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సర్పంచులు, మున్సిపల్ వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి గారితో, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గారు ,ఎస్పీ మహేష్ బి గితే గారు, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల రక్షణ.. సమాజం బాధ్యత టోల్ ఫ్రీ నంబర్లతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కిశోర బాలికలకు శిక్షణ ఇచ్చేందుకు కుట్టు మిషన్ అందజేశారు.



# ప్రజలు మెచ్చిన నాయకుడు = దేశపాగ నరసింహ

**(వై యాదగిరి ప్రజా తీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.15**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో.. ఈ మధ్యకాలంలో చాలామంది మహిళలకు అలాగే పురుషులకు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికి పుస్తే మెట్టెలు ఇచ్చి ప్రజలలో ఒక్కడిగా నిలిచాడు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తూ గ్రామంలో ఎలాంటి సమస్యలున్న అడిగిన వెంటనే స్పందిస్తున్న సర్పంచ్.. కల్వకుల్ కిరణ్ కు పుస్తె మెట్టెలు కానుకగా బహుకరించడం జరిగింది అదేవిధంగా సంఘం మైసయ్య కు పుస్తెమెట్టలు కానుకగా బహుకరించడం జరిగింది ఈ విధంగా గ్రామంలో చాలా మందికి ఇవ్వడం ఇవ్వడంతో.. గ్రామస్తులు ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలియజేశారు. అందుబాటులో ఉన్న లేకున్నా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పుస్తె మెట్టెలు అందజేయడం జరిగింది సర్పంచ్ నరసింహ ఆధ్వర్యంలో.. ఉప సర్పంచ్ షేక్ ఎజాస్ కాశకోని జగదీష్ గౌడ్ దంపతులు మాజీ వార్డు సభ్యులు మరియు కల్వకోల్ జంగయ్య కల్వకోల్ మహేందర్ 4వ వార్డు నెంబర్ గోరి చంద్రయ్య కర్రే సత్తయ్య హబీబ్ సమక్షంలో ఈ యొక్క పుస్తెమెట్టెలు అందజేయడం అని ఈ సందర్భంగా పత్రిక విలేకరులకు తెలియజేశారు.



# హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో అధికారులకు ప్రజలు సహకరించాలి

- హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి చేసుకున్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 15 (ప్రజాతీర్పు ):**

జనగణన ప్రక్రియలో భాగమైన హౌస్ లిస్టింగ్ జాబితా తయారీకి జనగణన సిబ్బందికి, ప్రజలంతా సహకరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కోరారు.శుక్రవారం కలెక్టర్ క్యాంపు నందు, జనగణనలో భాగంగా, తన నివాసానికి సంబంధించి, హౌస్ లిస్టింగ్ ప్రక్రియను కలెక్టర్ భవేశ్ మిశ్రా పూర్తి చేసుకున్నారు. ముందుగా తాను ఆన్ లైన్ లో పూర్తి చేసుకున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ వివరాలు, జనగణన సిబ్బందికి తెలియజేశారు. ఆ వివరాల ఆధారంగా, అధికారులు కలెక్టర్ హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేశారు.కలెక్టర్ నివాస గృహ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి చేసిన వారిలో సూపర్వైజర్ బి. రాజేందర్, ఎన్యుమరేటర్ లు హిమబిందు, నాగలత, తదితరులు ఉన్నారు.

## బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శిగా కుండే వెంకటేష్

**(వై యాదగిరి ప్రజా తీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.15**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన కుండే వెంకటేష్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ, గా విధులు నిర్వహించి అనంతరం.. బిజెపి పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జిగా ఉన్నారు. ప్రస్తుతం బిజెపి పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా కుండే వెంకటేష్ కి మహేశ్వరం మండల్ నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు అభినందించారు.. కుండే వెంకటేష్ మాట్లాడుతూ.. నాకు రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శిగా పదవి ఇచ్చినందుకుగాను.. ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి.. వచ్చే ఎన్నికలలో పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా నా వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు.

# మంగేల గ్రామం లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**బీర్పూర్ మే 15 (ప్రజాతీర్పు)**



బీర్పూర్ మండలంలో మంగేల గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ అధ్యక్షతన,ఏవో తిరుపతి ఆధ్వర్యంలో మంగేల గ్రామమూలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"రైతు అవగాహన కార్యక్రమము ఏర్పాటు.చేయడంజరిగింది.కార్యక్రమమూలో పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త డిఆర్.కే. భవ్య మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్లో ఉన్న వరి రకాలసాగుపై,తక్కువయూరియా వాడకం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, నిర్దేశించిన పురుగు, తెగుళ్ల, కలుపు మందుల వాడకం లో, సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి, పచ్చిరొట్ట పంటల సాగు, నేల ఆరోగ్యం ,అలాగే వరి పంట కోసిన తర్వాత పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నటం వంటి వివిధ అంశాల పై రైతులకు అవగాహన కల్పించటం జరిగింది.అలాగేఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి తిరుపతి రైతులు వానాకాలం పంటలసాగులోతీసుకోవాల్సిన పలు పంటల సాగు జాగ్రత్తల పైన అవగాహన కల్పించడం జరిగింది అలాగే మట్టి ఆరోగ్య యాజమాన్యం తీసుకోవలసిన జాగ్రత్తలు మట్టి పరీక్ష చేయించుకోవడం అనుగుణంగా ఎరువుల వాడకం చేపట్టడం పచ్చి రొట్టె ఎరువుల లాంటి వాటిని సాగు చేసి భూసారాన్ని పెంచాలని రైతులని కోరారు సమగ్ర పోషక యాజమాన్యం పైన ఎరువుల సమతుల్య వినియోగం పైన సేంద్రియ ఎరువుల ప్రోత్సాహం పైన సూక్ష్మ పోషకాల అవసరాల మీద పంటల మార్పిడి ఉపయోగాల పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది అలాగే నానో యూరియా నానో డి ఏ పి లాంటి ఎరువుల వినియోగం అవగాహన కల్పించడం జరిగింది ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు అవగాహన పెంచుకొని నేల ఆరోగ్యం మరియు రైతు ఆరోగ్యం మెరుగుపరచుకోవాలని రైతులను కోరారు సన్న రకం వరి వంగడాల సాగు ప్రోత్సాహం పైన వరి సన్న రకానికి ప్రభుత్వం ఇస్తున్నటువంటి అనువుగా ఉండేటువంటి కోరా కోరారు బీపీటీ 5204 ఆర్ఎన్ఆర్ 15 0 4 8 కేఎన్ఎమ్ 16 38 జేజియన్ 17 98 జై శ్రీరామ్ హెచ్ఎంటి సోనా లాంటి రకాలను సాగు చేయాలని రైతులను కోరారు యూరియా బుకింగ్ యాప్ పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది పంట అవశేషాలను కాల్చకూడదని తద్వారా భూసార నష్టం మరియు వాయు కాలుష్యం రైతులకు ఉపయోగపడే నేలలో ఉన్నటువంటి సూక్ష్మజీవులన్నీ నాశనం అవుతాయని వాటిని జీవవైవిద్య నష్టానికి కారకులం కాకూడదని రైతులకు విజ్ఞప్తి చేయడం జరిగింది.రైతు సంక్షేమ పథకాల గురించి భూసార పరీక్షలు. ప్రకృతి వ్యవసాయం ఎరువుల వాడకం యూరియా బుకింగ్ అప్ సన్నరకాలు ఇలా పలు అంశాల పై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి అయ్యోరీ వినోద్ ,హెచ్ ఈ ఓ రాజేష్, రాజేష్ ఆయిల్ పామ్ ఇంచార్జి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020